


గాంధీ కుటుంబాన్ని పొగడడానికే బిసి ధర్నా


PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd


ఆచార్య కొత్తపెల్లి. జయశంకర్ సార్ జయంతి వేడుకలు





Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 220 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- గురువారం 07 ఆగస్టు 2025


# బిసి బిల్లును వెంటనే ఆమోదించాలి

## మహాధర్నాలో డిప్యూటి సిఎం భట్టి డిమాండ్



**న్యూఢిల్లీ,ఆగస్టు 06(పిసిడబ్ల్యు న్యూస్):** బీసీ బిల్లుకు రాష్ట్రపతి వెంటనే ఆమోదం తెలపాలని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు జరిగితే.. దేశానికి తెలంగాణ రోల్ మోడల్‌గా నిలుస్తుందని తెలిపారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అమలుపై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు. బిల్లు ఆమోదం కోసం నినాదాలు చేస్తూ.. జంతర్ మంతర్ వద్ద బైఠాయించారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి కులగణన చేయగలరా.. అని ప్రశ్నించిన ప్రతిపక్షాలకు కులగణన చేసి చూపెట్టారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఆదేశాలతో సైంటిఫిక్‌గా సర్వే చేసినట్లు- చెప్పుకొచ్చారు. బిల్లు అమలు అయితే.. 42 శాతం విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ఆమోదం తెలుపాల్సిందే అని డిమాండ్ చేశారు. ఈ బిల్లుతో ఓబీసీల కల నెరవేరాలని ఆకాంక్షిస్తున్నట్లు- భట్టి చెప్పారు. బీసీ రిజర్వేషన్ల కల్పనలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని భట్టి మండిపడ్డారు. తెలంగాణలో బీసీ మిగతా2లో...



# బిసి రిజర్వేషన్లపై మీకెందుకు కక్ష

- తెలంగాణపై గుజరాతీల పెత్తనం ఏంది?
- 42శాతం రిజర్వేషన్లు ఇస్తారా..గద్దె దింపాలా?
- మోడీపై నేరుగా విమర్శలు గుప్పించిన సిఎం రేవంత్
- ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ధర్నాల ఉద్వేగ పూరిత ప్రసంగం
- బిజెపి, బిఆర్ఎస్ తీరును తూర్పారా పట్టిన రేవంత్ రెడ్డి



**న్యూఢిల్లీ,ఆగస్టు 06(పిసిడబ్ల్యు న్యూస్):** బీసీ రిజర్వేషన్ల బిల్లులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపకపోతే.. ప్రధాని మోడీని గద్దెదించి, రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుని బీసీ రిజర్వేషన్లు సాధించుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రధాని మోడీ మెడలు వంచేందుకే ఢిల్లీలో మహాధర్నా చేపట్టామని.. కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లులకు ఆమోదం తెలకపపోతే ప్రధాని మోడీని గద్దె దింపుతామని హెచ్చరించారు. బీజేపీ మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ చెప్పినా మోడీ ప్రధాని పదవి వదులుకోవడం లేదని.. 75 ఏళ్ల నిబంధన ఆయనకి వర్తించదా అని ప్రశ్నించారు. మోడీ గద్దె దిగినా.. దిగకపోయినా.. 2029లో మేమే ఆయనను గద్దె దింపి.. రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుంటామని..ఇదే మా శపథమని ఘాటు వ్యాఖ్యలు చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని 150 సీట్లకే పరిమితం చేస్తామని సవాల్ విసిరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేస్తూ టీ-పీసీసీ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ మిగతా2లో...



# బీసీలపై కాంగ్రెది దొంగ ప్రేమ

**50ఏళ్ల పాలనలో బీసీలకు ఎనలేని నష్టం : బండిసంజయ్**

**హైదరాబాద్,ఆగస్టు 06(పిసిడబ్ల్యు న్యూస్):** 50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఏనాడైనా బీసీలను పట్టించుకున్న దాఖలాలు ఉన్నాయా?.. సీఎంను చేసిన లెక్కలు ఉన్నాయా ఉంటే చెప్పాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ మిగతా2లో...

# కాంగ్రెస్ ఢిల్లీ ధర్నా అట్టర్ ఫ్లాప్

- రాహుల్, ఖర్గేలు డుమ్మా కొట్టడమే నిదర్శనం
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్,ఆగస్టు 06(పిసిడబ్ల్యు న్యూస్):** బీసీలకు 42శాతం కోటా పేరిట సీఎం రేవంత్ రెడ్డి అండ్ బ్యాచ్ ఢిల్లీ వెళ్లిన చేసిన డ్రామా అట్టర్ ఫ్లాప్ అయ్యిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. ఢిల్లీ వేదికగా నిర్వహించిన దొంగ దీక్షకు.. కూతవేటు దూరంలో ఉండి రాహుల్ గాంధీ రాలేదని.. మాకు బీసీల కన్నా బిహారే ముఖ్యమని ఏఐసీసీ అధ్యక్షుడు మిగతా2లో...

# భారత్‌కు ట్రంప్ బిగ్ షాక్..


## అదనంగా మరో 25 శాతం సుంకాలు విధింపు

**వాషింగ్టన్:ఆగస్టు 06(పిసిడబ్ల్యు న్యూస్):** భారత్‌కు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరోసారి బిగ్ షాకిచ్చాడు. భారత్ పై అదనంగా మరో 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించాడు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడంపై తీవ్ర అభ్యంతరం తెలుపుతూ.. భారత్ పై ఇప్పటికే 25 శాతం సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. తాజాగా మళ్లీ 25 శాతం అదనంగా సుంకాలను విధించడంతో.. భారత్‌పై మొత్తం సుంకాలు 50 శాతానికి పెరిగాయి. భారత్ మంచి వాణిజ్య భాగస్వామి కాదని, ప్రపంచంలోనే అత్యధిక సుంకాలు విధిస్తున్న దేశాలలో భారత్ ఒకటి అని.. అందుకే భారత్ తో తాము తక్కువ వాణిజ్య వ్యాపారాన్ని చేస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నాడు. రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తున్నందున రాబోయే 24 గంటల్లో



భారత్ పై సుంకాలను భారీగా పెంచుతానని మంగళవారం ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ట్రూత్‌లో పోస్ట్ చేశాడు. అన్నట్టుగానే ఒక రోజు గడవకముందే భారత్ పై మరో 25 శాతం అదనపు సుంకాలను విధించాడు.

# కర్తవ్యభవన్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ



**ఢిల్లీ,ఆగస్టు 06(పిసిడబ్ల్యు న్యూస్):**దేశ రాజధాని ఢిల్లీలో ఉమ్మడి కేంద్ర సచివాలయ ప్రాజెక్టు కింద మొత్తం 10 కార్యాలయ భవనాల నిర్మాణాన్ని 22 నెలల్లో పూర్తిచేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని ప్రకటించింది. వాటిలో మొదటిదైన కర్తవ్య భవన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం ప్రారంభించారు. మిగతా2లో...

# ఉత్తరకాశిలో వరద బీభత్సం..

**- 28 మంది కేరళ పర్యాటకులు గల్లంతు**



**ఢిల్లీ, ఆగస్టు 06(పిసిడబ్ల్యు న్యూస్):**ఆకస్మిక వరదలతో ఉత్తరాఖండ్‌లో తీవ్ర విషాదం నెలకొంది. మంగళవారం (ఆగస్టు 5) ఉత్తరా ఖండ్‌లోని ఉత్తరకాశి జిల్లాలోని ధరాలి, సుఖీ అనే గ్రామాలను వరదలు ముంచెత్తాయి. భారీ వర్షం కారణంగా మెరుపు వరద ధరాలి గ్రామాన్ని సగం తుడిచిపెట్టేసింది. కళ్లముందే ఇళ్లు, వాహనాలు కొట్టుకుపోయాయి. ప్రాణాలు రక్షించుకునేందుకు పరుగెత్తున్న వారిని వరద రాకాసిలా ముంచెత్తింది. దీంతో పదుల సంఖ్యలో జనాలు బురదలో కూరుకుపోయారు. ఇండ్లు, హెూటళ్లను మిగతా2లో...



# సృష్టి ఫెర్టిలిటీ కేసులో 17 మంది అరెస్టు

**హైదరాబాద్,ఆగస్టు 06(పిసిడబ్ల్యు న్యూస్):** గోపాలపురం సృష్టి ఫెర్టిలిటీ హాస్పిటల్ కేసులో తాజాగా 6 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు, వారిని రిమాండ్‌కు తరలించారు. ఇప్పటివరకు మొత్తం 17 మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు సమాచారం. అరెస్ట్ అయిన వారిలో డాక్టర్లు, మిగతా2లో...

# యూపిఐ పేమెంట్లకు ఛార్జీలు తప్పవా?




**ముంబై,ఆగస్టు 06(పిసిడబ్ల్యు న్యూస్):**యూపీఐ సర్వీసులు ఎప్పటికీ ఉచితంగానే అందుబాటులో ఉంటాయా? అన్న ప్రశ్నకు రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పందించారు. ఎంపీసీ నిర్ణయాల ప్రకటన తర్వాత ఆయన మిగతా2లో...

# లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ మనోహర్‌ను కలిసిన లైసెన్స్ హెూల్డర్స్ డీలర్లు



**వరంగల్ జిల్లా ప్రతినిధి,ఆగస్టు 06(పిసిడబ్ల్యు న్యూస్):** లీగల్ మెట్రోలాజీ శాఖ కొత్తగూడెం భద్రాద్రి జిల్లా నుండి పదోన్నతి పొంది వరంగల్ జిల్లా కు బదిలీపై వచ్చిన జిల్లా ఇన్‌స్పెక్టర్ కె.మనోహర్ ను వరంగల్ జిల్లాలోని ఎలక్ట్రానిక్ రిపేరింగ్ లైసెన్స్ హెూల్డర్లు, డీలర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. వరంగల్ జిల్లాకు వచ్చిన సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్స్పెక్టర్ కె.మనోహర్ మాట్లాడుతూ తమ పదోన్నతిని సేవా దృక్పథంతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు వినియోగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ వెయిట్స్ అండ్ మేజర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులుఅహ్మద్ అలీ, సాంబారీ సత్యనారాయణ, వి. సత్యనారాయణ, దాసరి విజయ కుమార్, మహమ్మద్ ఖాజా మొయినుద్దీన్ , సంజీవకుమార్, అబుద్, హరీష్ , అరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కర్తవ్యభవన్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ మీడియాకు ఈ విషయాన్ని వెల్లడించారు. సీసీఎస్-3గా పరిగణిస్తున్న కర్తవ్య భవన్‌లోకి కేంద్ర హోంశాఖ, విదేశీ వ్యవహారాల శాఖ, పెట్రోలియం శాఖలతోపాటు ప్రధానమంత్రికి ముఖ్య శాస్త్ర వ్యవహారాల సలహాదారు కార్యాలయాలు తరలివెళ్లనున్నాయి. 2019లో ప్రారంభించిన సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో సిద్ధమైన మొదటి భవనమిదే. ప్రస్తుతం శాస్త్రి భవన్, కృషి భవన్, నిర్మాణ్ భవన్, ఉద్యోగ్ భవన్‌లలో ఉన్న కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు సీసీఎస్ ప్రాజెక్టు కింద నిర్మితమయ్యే నూతన భవనాల్లోకి క్రమంగా మారిపోతాయి. అన్ని కార్యాలయాలు కొత్త భవనాల్లోకి మారిన తర్వాత పాత భవనాల కూల్చివేతకు టెండర్లు పిలువనున్నట్లు సమాచారం.

## ఉత్తరకాశీలో వరద బీభత్సం..

(మొదటి పేజీ తరువాయి)

బురద ముంచెత్తింది. దాదాపు 25 హోటళ్లు కొట్టుకుపోయాయి. వరద కారణంగా ఇప్పటివరకు ఐదుగురు మరణించినట్లు అధికారులు గుర్తించారు. ఈ ఘటనలో కేరళకు చెందిన 28 మంది పర్యాటకుల బృందం గల్లంతు అయినట్లు తెలుస్తోంది. ఉత్తరకాశీ నుండి గంగోత్రికి బయలుదేరుతున్న సమయంలో వారు చివరిసారిగా తమతో మాట్లాడారని.. ఇప్పుడు వారి ఫోన్లు పనిచేయడం లేదని పర్యాటకుల బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సంఘటనాస్థలంలో ప్రస్తుతం భారత సైన్యం, ITBP, NDRF, SDRF బృందాల నేతృత్వంలో సహాయక చర్యలు ముమ్మరంగా జరుగుతున్నాయి. భారీ వరదలతో కొట్టుకుపోయిన రోడ్లు, కూలిపోయిన వంతెనల కారణంగా సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. ధరాలి నుండి ఇప్పటివరకు 130 మందికి పైగా ప్రజలను రక్షించారు. అయితే, కేరళ పర్యాటక బృందం ఆచూకీ ఇంకా తెలియలేదు.

## యూపిఐ పేమెంట్లకు ఛార్జీలు తప్పవా?

(మొదటి పేజీ తరువాయి)

మీడియాతో ఆయన మాట్లాడారు. డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను నడిపేందుకు అయ్యే ఖర్చును కాలక్రమేణా ఎవరైనా భరించాల్సి ఉంటుందన్నారు. యూపీఐ సర్వీస్‌లు ఎప్పుడూ ఉచితంగానే అందుబాటులో ఉంటాయన్న విషయం తాను చెప్పలేనన్నారు. ఆపరేషన్‌కు సంబంధించిన ఖర్చులు ఉన్నాయని.. ఖర్చును ఎవరైనా భరించాల్సి ఉంటుందన్నారు. ఎవరు చెల్లిస్తారనేది ముఖ్యమని.. కానీ ఎవరు చెల్లిస్తున్నారనే ముఖ్యం కాదన్నారు. ఈ మోడల్ స్థిరత్వం, సమష్టిగా, వ్యక్తిగతంగా ఆపరేషన్ కోసం చెల్లింపులు ముఖ్యమన్నారు. యూపీఐ వ్యవస్థపై విధిస్తున్న చార్జీలపై నివేదికల నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

## కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి ఊరట

**హైదరాబాద్,ఆగస్టు 06(పిసిడబ్ల్యు న్యూస్):** కేంద్రం హోం మంత్రి అమిత్‌షా పరువుకు భంగం కలిగించేలా వాఖ్యలు చేశారనే కేసులో కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీకి ఊరట లభించింది. ఈ కేసులో ఆయనకు జారా?ండ్‌లోని ఎంపీ-ఎమ్మెల్యే కోర్టు బెయిల్ మంజూరు చేసింది. రాహుల్ గాంధీ స్వయంగా చాయిబాసా కోర్టు ముందు బుధవారంనాడు హాజరయ్యారు. దీనికి ముందు, రాహుల్ గాంధీ కోర్టుకు హాజరవుతున్న నేపథ్యంలో కోర్టు చుట్టూ భద్రతను పెంచారు. శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకుని స్థానిక యంత్రాంగం భద్రతా ఏర్పాట్లు చేసింది. రాంచీ నుంచి చాయిబాసాకు రాహుల్ హెలికాప్టర్‌లో వచ్చారు. ఇందుకోసం టాటా కాలేజీ గ్రౌండ్స్‌లో హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు. జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబుసోరెన్ అంత్యక్రియలకు హాజరయ్యేందుకు రాహుల్ మంగళవారంనాడు రాష్ట్రానికి వచ్చారు. రాహుల్ గాంధీ 2018లో జరిగిన ఒక ర్యాలీలో అమిత్‌షా పరువుకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేశారంటూ ప్రతాప్ కుమార్ అనే వ్యక్తి పరువునష్టం కేసు వేశారు. జూన్ 26న ప్రత్యేక కోర్టు ముందు రాహుల్ హాజరు కావాల్సి ఉండగా ఆయన తరఫు న్యాయవాది తన క్లయింట్ ఆరోజు హాజరుకాలేరని, ఆగస్టు 6వ తేదీని హాజరయ్యేందుకు వీలు కల్పించాలని కోర్టును కోరారు.

## ఓటర్ల లిస్టుపై వివరణ ఇవ్వండి

### - ఈసీకి సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ, ఆగస్టు 06(పిసిడబ్ల్యు న్యూస్):** బిహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం ఓటరు జాబి తా ప్రత్యేక సమగ్ర సవరణ జరిపిన ఎన్నికల కమిషన్ 1న ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. 65 లక్షల మందిని ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగించినట్టు ప్రకటించింది. దీనిపై సుప్రీంకోర్టు బుధవారంనాడు ఈసీకి ఆదేశాలు జారీ చేసింది. తొలగించిన 65 లక్షల ఓటర్ల వివరాలను ఆగస్టు 9వ తేదీలోగా తమకు సమర్పించాలని ఆదేశించింది. బిహార్‌లో చేపట్టిన ఎస్ఐఆర్‌ను అసోసియేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్ అనే ఎన్‌జీఓ గతంలో సుప్రీంకోర్టులో సవాలు చేసింది. ముసాయిదా ఓటర్ల జాబితా అనంతరం మరోసారి కోర్టును అశ్రయించింది. రాజకీయ పార్టీలకు ఓటర్ల జాబితాను ఇచ్చినప్పటికీ ఓటర్ల తొలగింపునకు కారణాలు చెప్పలేదని ఎన్‌జీపీ తరఫు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టుకు తమ వాదనలు వినిపించారు. దీనిపై న్యాయమూర్తులు సూర్యకాంత్, ఉజ్జల్ భుయాన్, ఎన్ కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం స్పందిస్తూ, తొలగించిన ఓటర్ల జాబితా వివరాలు ఇప్పటికే రాజకీయ పార్టీలకు ఇచ్చినందున ఆ వివరాలను ఎన్‌జీవోకు కూడా అందించాలని ఈసీ తరఫు న్యాయవాదిని ఆదేశించింది. ప్రస్తుతం జాబితా వివరాలను అందిస్తుందని, కారణాలను వివరిస్తుందని ధర్మాసనం స్పష్టం చేసింది.

## బిసి బిల్లును వెంటనే ఆమోదించాలి

(మొదటి పేజీ తరువాయి)

రిజర్వేషన్లు జరగకుండా.. బీజేపీ నాయకులు అడ్డుకుంటు-న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ముస్లింల పేరుతో బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటోందని భట్టి విమర్శించారు.

## సృష్టి ఫెర్టిలిటీ కేసులో 17 మంది అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

ఏజెంట్లు ముఖ్యంగా మహిళా ఏజెంట్లు అధికంగా ఉన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితురాలిగా ఉన్న డాక్టర్ నమ్రతపై ఒక్క గోపాలపురం పోలీస్ స్టేషన్‌లోనే 8 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ఆమెతో పాటు ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ విద్యులతను కూడా పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు డాక్టర్ నమ్రతకు చెందిన బ్యాంక్ ఖాతాలు, హాస్పిటల్ అకౌంట్లు ఫ్రీజ్ చేశారు. ఈ ఖాతాల్లో కోట్ల రూపాయల నగదు జమై ఉందని అధికారులు గుర్తించారు. ప్రస్తుతం మరికొన్ని ఖాతాలను కూడా గుర్తించే పనిలో ఉన్నారు. ఇప్పటివరకు దర్యాప్తులో బయటపడిన వివరాల ప్రకారం, సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ ద్వారా 70కి పైగా భార్యాభర్తలు %×ఎఫ్% చికిత్స కోసం వచ్చి, సరోగసి పేరుతో మోసపోయారని పోలీసులు వెల్లడించారు. సృష్టి ఫెర్టిలిటీ హాస్పిటల్ డాక్టర్ నమ్రత తోపాటు మరికొందరూ చైల్డ్ ట్రాఫికింగ్‌కు పాల్పడ్డట్లు పక్కా ఆధారాలు లభించాయి. గోపాలపురం పోలీసులు మరోసారి సృష్టి హాస్పిటల్‌కి వెళ్లి కీలక డాక్యుమెంట్లు, రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. ఇవి కేసుకు మద్దతుగా కీలక ఆధారాలుగా మారనున్నాయి. అలాగే, ఈ రోజు మరో కొన్ని అరెస్టులు జరగవచ్చని సమాచారం. నిందితుల జాబితా ఇంకా పెరిగే అవకాశం ఉంది. పోలీసులు డాక్టర్ నమ్రత అనుబంధంగా ఉన్న ఇతర హాస్పిటళ్లను, ఆసుపత్రుల్లోని కార్యకలాపాలను పరిశీలిస్తున్నారు. అక్రమంగా సంపాదించిన డబ్బును వేరే అకౌంట్లలోకి మళ్లించి ఉండే అవకాశం ఉన్నందున ఆ దిశగా విచారణ జరుగుతోంది.

## బిసి రిజర్వేషన్లపై మీకెందుకు కక్ష

(మొదటి పేజీ తరువాయి)

దగ్గర మహాధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..రిజర్వేషన్లు 42 శాతం ఇవ్వాలని రెండు బిల్లులను ఆమోదించాం. ఆనాటి సీఎం కేసీఆర్ బీసీలపై కక్ష్య గట్టి తెలంగాణలో 50 శాతం మించకుండా చట్టం చేశారు. బలహీన వర్గాలకు అన్యాయం చేసే చట్టాన్ని తొలగించేందుకు ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును చట్టం చేసి గవర్నర్ రాష్ట్రపతికి పంపించారు. 50 శాతం క్యాప్‌ను తొలగించే ఆర్డినెన్స్ కూడా రాష్ట్రపతి దగ్గరకు వచ్చింది. నాలుగు నెలలు గడిచినా ఆమోదం లేదు. బీసీలకు అన్యాయం చేస్తుంటే గల్లీ నుంచి ఢిల్లీకి వచ్చి ధర్నా చేపట్టాం అని అన్నారు. హైదరాబాద్‌లో, తెలంగాణలో చేస్తే తెలంగాణ వ్యాప్తంగా ఉన్న పార్టీల మద్దతు మాత్రమే ఉంటుంది. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద చేస్తే దేశ వ్యాప్తంగా ఉన్న పార్టీల మద్దతు ఇస్తున్నారు. అదే విధంగా ఇండియా కూటమి పార్టీలు, నేతలు కూడా మద్ధతు ఇస్తున్నారు. తెలంగాణ కోసం పార్లమెంటులో మోదీ సర్కార్‌తో కొట్లాడుతామని ధర్నాకు వచ్చి అండగా నిలిచారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జోడో యాత్ర చేసి దేశానికి రాహుల్ హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో కులగణన చేస్తామని తెలంగాణ ప్రజలకు హామీ ఇచ్చారని అంటూ, ఆ హామీ మేరకు 42శాతం చట్టం చేశామని అన్నారు. కామారెడ్డిలో 42 శాతం బీసీ డిక్లరేషన్ ఇచ్చాం. రాహుల్ గాంధీ, సిద్ధరామయ్య కామారెడ్డిలో హామీ ఇచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఏ ఒక్క ముఖ్యమంత్రి చేయని సాహసం మేము చేశాం. కేబినెట్ మంత్రులు నాకు అండగా నిలిచి 300 మంది సీఎంలు చేయలేని పనిని చేసే అవకాశం నాకు కల్పించారు. దేశానికే ఆదర్శంగా నిలబడటానికి తెలంగాణ సీఎంగా నాకు అవకాశం వచ్చింది. రాహుల్ గాంధీ సందేశాన్ని అందిపుచ్చుకుని.. జనగణనలో కులగణన చేయాలని నిర్ణయించాం అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లులకు ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. మోడీ సర్కార్ బిల్లులకు ఆమోదం తెలిపే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ సంకల్పిస్తే.. ఆ రెండు పార్టీలు మోకాలడ్డేస్తున్నాయని ఫైర్ అయ్యారు. బలహీన వర్గాలకు రిజర్వేషన్లు ఇవ్వాలని అసెంబ్లీలో మేం బిల్లులు ఆమోదిస్తే.. మా బిల్లును తుంగలో తొక్కే హక్కు మీకు ఎవరిచ్చారని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బీసీ పేరుతో కాంగ్రెస్ డ్రామాలేస్తుందని డ్రామారావు అంటుండు. కానీ డ్రామాలు ఆడేదే కల్వకుంట్ల ఫ్యామిలీ అని తెలంగాణ రాష్ట్రమంతా తెలుసని రేవంత్ కౌంటర్ ఇచ్చారు. డ్రామా మీ కుటుంబంలో ఉంటే.. బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలనే చిత్తశుద్ధి మాకుందన్నారు. మీ ఇంట్లనే పరిస్థితి సక్కగ లేదు. ఒకరు బీసీలకు మద్ధతు అంటారు.. ఇంకొకాయన అసలు మాట్లాడరు.. మరొకరు మధ్యరకం అంటారు.. అటు-ఇటు- గానీ వాళ్లు నా గురించి మాట్లాతారా అని ఫైర్ అయ్యారు.వంద మీటర్ల గోతి తొవ్వి పాతిపెట్టినా మీకు బుద్ధి రాలేదని బీఆర్ఎస్‌ను కడిగిపారేశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లులకు అసెంబ్లీలో మద్దతు తెలిపిన బీఆర్ఎస్.. ఆ బిల్లులకు కేంద్రం ఆమోదం తెలపాలని ఢిల్లీలో కాంగ్రెస్ చేపట్టిన మహాధర్నాకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు.బీసీల ఓట్లు- మీకు అవసరం లేదా.. బలహీనవర్గాల పట్ల ఇదేనా మీ చిత్తశుద్ధి అని నిలదీశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదించాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎందుకు నిలదీయట్లేదని ప్రశ్నించారు. బలహీన వర్గాలకు అన్యాయం చేసే ఆ చట్టాన్ని తొలగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొచ్చిందని.. ఆ ఆర్డినెన్స్‌ను కూడా కేంద్రం తొక్కిపెట్టిందన్నారు. ఈ ధర్నాలు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యలేలు పాల్గొన్నారు.

## గాంధీ కుటుబాన్ని పొగడడానికే బిసి ధర్నా

**సోనియా, రాహుల్ జపంలో తరించిన రేవంత్**

**జంతర్‌మంతర్ ధర్నాపై కిషన్ రెడ్డి ఎద్దేవా**



**న్యూఢిల్లీ, ఆగస్టు 06(పిసిడబ్ల్యు న్యూస్):** జంతర్ మంతర్‌లో కాంగ్రెస్ పార్టీ పెట్టుకున్న సభ.. గాంధీ కుటుంబాన్ని పొగడటానికే సరిపోయిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రాజకీయంగా ఎదురవుతున్న ఒత్తిడిని తట్టుకునేందుకు.. గాంధీ కుటుంబం అనుగ్రహం పొందాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ సభ పెట్టుకున్నారని ఆరోపించారు. ఢిల్లీలో తెలంగాణ కాంగ్రెస్ నాయకులు చేస్తున్న బీసీ ధర్నాపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి 31 నిమిషాల ప్రసంగంలో.. 50 శాతం కంటే ఎక్కువ సమయం రాహుల్, సోనియా జపం చేయడానికే సరిపోయిందని కిషన్ రెడ్డి విమర్శించారు. బీసీ రిజర్వేషన్లు ఇస్తామని తెలంగాణ ప్రజలకు హామీ ఇచ్చారు.. దాన్ని పూర్తిచేసుకోవాల్సిన బాధ్యత కూడా కాంగ్రెస్ దే అని ఆయన ఉద్ఘాటించారు. అందుకోసం న్యాయపరమైన, చట్టపరమైన అంశాలపై దృష్టిసారించి, చిత్తశుద్ధితో పనిచేయాలని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం అది చేయలేక.. బట్టకాల్చి బీజేపీ మీద వేస్తామంటే చూస్తు ఊరుకోమని కిషన్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. చట్టపరమైన, న్యాయపరమైన ప్రణాళిక లేకుండా.. కామారెడ్డి డిక్లరేషన్‌ను రాహుల్ గాంధీ ప్రకటించారని గుర్తు చేశారు. 18 నెలలు గడుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి డిక్లరేషన్‌లో పేర్కొన్న అంశాల అమలు ఊసెత్తడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రధాని నరేంద్ర మోదీని రేవంత్ రెడ్డి విమర్శిస్తే.. అది ఆకాశం మీద ఉమ్మేయడమే అని కిషన్ రెడ్డి విర్శించారు. వివిధ కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు- చేయాలి కానీ ఆ దిశగా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని అన్నారు. రజకులు, గౌడ్లు.. ఇలా ఏ ఒక్క బీసీ వర్గాన్ని వదలకుండా అందరినీ కాంగ్రెస్ నిట్టనిలువునా మోసం చేసిందని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే.. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత బయటపడుతుందని నిర్వహించడం లేదన్నారు. రిజర్వేషన్ల పేరుతో డ్రామాలు ఆడుతున్నారు తప్ప.. సీఎంకు బీసీలకు సాధికారత కల్పించే విషయంలో చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. తెలంగాణలో ధర్నా చేస్తే.. ఎవరూ పట్టించుకోరని.. ఢిల్లీకి వచ్చి పగటివేషాలు వేస్తున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎవరు అధికారంలో ఉన్నా.. మజ్లిస్ పార్టీ చెప్పినట్లు- పనిచేస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అధికారికంగా 10శాతం ముస్లింలను బీసీల్లో చేర్చి 42శాతం రిజర్వేషన్ అమలు చేస్తే.. బీసీలకు రాజ్యాధికారం కష్టమేననేది తెలంగాణ సమాజానికి అర్థమైందన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ ముస్లింలతో కూడిన బీసీ రిజర్వేషన్లను బీజేపీ అంగీకరించదని తేల్చి చెప్పారు. దేశంలో మోదీ నేతృత్వంలో ప్రజలకు సుస్థిరమైన పాలన అందుతోదని కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు.

## కాంగ్రెస్ ఢిల్లీ ధర్నా అట్టర్ ఫ్లాప్

(మొదటి పేజీ తరువాయి)

మల్లికార్జున ఖర్గే రాలేదని తెలిపారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన బీసీ ధర్నాపై హరీశ్‌రావు ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. మీ ధర్నాలో నిజాయితీ లేదని, బీసీలకు 42శాతం కోటా అమలు చేస్తారనే మాటలపై నమ్మకం రాహుల్ గాంధీ, ఖర్గే లతో పాటు-, తెలంగాణ ప్రజలకు కూడా లేదని సుస్పష్టం అయ్యిందని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. మేం గుజరాత్ లో అడగలేదు, ఉత్తర్ ప్రదేశ్ లో అడగలేదు, మహారాష్ట్రలో అడగలేదు తెలంగాణలోనే బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అడుగుతున్నాం అని రేవంత్ రెడ్డి ప్రసంగిస్తే.. అదే సమయంలో రాహుల్ గాంధీ గారూ.. ఈ పోరాటం తెలంగాణ కోసం మాత్రమే కాదు, యావత్ దేశం కోసం చేస్తున్న పోరాటం అని ట్వీట్ చేస్తరు. ఒకే రోజు, ఒకే సమయంలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటలకు, రాహుల్ గాంధీ చెప్పిన మాటలకే పొంతన లేదని విమర్శించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ మీద కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో రెండు నాల్కల ధోరణి చూస్తేనే అర్థమవుతున్నదని అన్నారు.మీరు ప్రజలను కొన్నిసార్లు మోసం చేయవచ్చు లేదా కొంతమంది ప్రజలను అన్నిసార్లు మోసం చేయవచ్చు. కానీ అందర్నీ అన్ని సమయాల్లో మోసం చేయలేరు ' అని అబ్రహం లింకన్ చెప్పిన నీతి వాక్యాన్ని ఈ సందర్భంగా హరీశ్‌రావు ప్రస్తావించారు. ఇదిలావుంటే సీనియర్ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరును మాజీమంత్రి హరీశ్‌రావు ఖండించారు. ఇందిరమ్మ రాజ్యం అని గొప్పలు చెప్పుకొంటూ మహిళా సభ్యురాలి పట్ల కర్కశంగా వ్యవహరించడం సిగ్గుచేటని మండిపడ్డారు. రేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వాన్ని నిలదీయడమే సబిత చేసిన తప్పా అని ప్రశ్నించారు. మంత్రి సమక్షంలోనే కాంగ్రెస్ నాయకులు వీధి రౌడీలుగా బెదిరింపులకు పాల్పడుతుంటే అడ్డుకోవాల్సిన పోలీసులు వారితో కలిసి మహిళా ఎమ్మెల్యేపై దౌర్జన్యానికి పాల్పడటం దుర్మార్గమని విమర్శించారు. ఆమెపై అనుచితంగా ప్రవర్తించిన పోలీసులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ తాటాకు చప్పుళ్లు, రౌడీ మూకల దాడులకు భారత రాష్ట్ర సమితి భయపడదన్నారు. ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని, ప్రజాక్షేత్రంలో వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని హరీశ్‌రావు తెలిపారు.

## బీసీలపై కాంగ్రెది దొంగ ప్రేమ

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నించారు. ముస్లిం రిజర్వేషన్ల కోసమే కాంగ్రెస్ ధర్నా చేస్తోందని ఆరోపణలు చేశారు. ఇది కామారెడ్డి డిక్లరేషన్ కానే కాదని.. ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషనేనని విమర్శలు చేశారు. బీసీలకు 5శాతం పెంచి.. ముస్లింలకు అదనంగా పదిశాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కుట్ర చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఢిల్లీ వేదికగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. బీసీ ముసుగులో ముస్లింలకు వంద శాతం రిజర్వేషన్లను అమలు చేసే కుట్ర జరుగుతోందని ఆక్షేపించారు. కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరువైందని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే మద్దతిస్తామని క్లారిటీ ఇచ్చారు. బీసీలకు ఏ పార్టీ ఏం చేసిందో బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు బండి సంజయ్. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎన్నడైనా బీసీని ప్రధాని చేశారా? అని బండి సంజయ్ ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 48 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా? అని నిలదీశారు. తెలంగాణ కేబినెట్, నామినేటెడ్ పదవుల్లో ఎంతమంది బీసీలకు ఇచ్చారో చర్చిద్దామా? అని సవాల్ విసిరారు. లోక్‌సభ సభ్యుల్లో ఎంతమంది బీసీలకు సీట్లిచ్చారో సమాధానమివ్వగలరా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ పార్టీనా బీసీల గురించి తమకు నీతులు చెప్పేది? అని నిలదీశారు. బీసీని ప్రధాని చేసిన ఘనత బీజేపీదేనని ఉద్ఘాటించారు బండి సంజయ్. 27మంది బీసీ కేంద్రమంత్రులను, అనేక రాష్ట్రాలకు బీసీ సీఎంలను నియమించిన ఘనత బీజేపీదేనని బండి సంజయ్ కేంద్రంపై నెపం మోసిందని చెప్పారు. బీసీ రిజర్వేషన్ల నుంచి కాంగ్రెస్ నేతలు తప్పుకోవాలనుకుంటున్నారని ధ్వజమెత్తారు. యూపీ, బెంగాల్, బిహార్ తరహాలో తెలంగాణలోనూ కాంగ్రెస్ కనుమరుగవడం తథ్యమని బండి సంజయ్ హెచ్చరించారు. ఈరోజు న్యూఢిల్లీలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముస్లింలకు వంద శాతం రిజర్వేషన్లు కల్పించేందుకే జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తోందే తప్పా బీసీల కోసం కానేకాదని స్పష్టం చేశారు. కామారెడ్డి డిక్లరేషన్‌పై కాంగ్రెస్ మాట తప్పిందని విమర్శించారు. మైనార్టీ ఓట్ల కోసం ముస్లిం డిక్లరేషన్‌ను అమలు చేయాలనుకుంటోందని విమర్శించారు. బీసీలను ఘోరంగా మోసం చేస్తోంది. అందుకే కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరువైందని బండి సంజయ్ ఆక్షేపించారు.

## హైదరాబాద్‌లో డికె శివకుమార్

### - మర్యాదపూర్వకంగా కలిసిన రాజగోపాల్

**హైదరాబాద్,ఆగస్టు 06(పిసిడబ్ల్యు న్యూస్):** కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లో బస చేసిన డికెతో ఓ ప్రైవేట్ హోటల్లో.. భేటీ అయ్యారు. రాజగోపాల్ రెడ్డి, డీకే శివకుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. అయితే తాజాగా రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవి ఇస్తానంటేనే కాంగ్రెస్‌లోకి వచ్చా అని తెలిపారు. కాంగ్రెస్‌లో తనని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భువనగిరి ఎంపీని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామని కాంగ్రెస్ పెద్దలు చెప్పారని కుండబద్దలు కొట్టారు. ప్రజల కోసం మరోసారి పదవీ త్యాగాని-కై-నా రెడీ అని సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే గత కొన్నిరోజులుగా.. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీపై రాజగోపాల్ రెడ్డి అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో డీకే శివకుమార్, రాజగోపాల్ రెడ్డిల భేటీ- ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే గురువారం డీకే శివకుమార్, సీఎం రేవంత్ రెడ్డిని కలవనున్నట్లు- సమాచారం.

# బాలల సంరక్షణ కొరకు సమన్వయంతో పని చేయాలి

## వరంగల్ పోలీస్ కమిషనరేట్ అడిషనల్ డిసిపి (అడ్మిన్) ఎన్ రవి



**హన్మకొండ,ఆగస్టు 06(పిసిడబ్ల్యు న్యూస్):** వరంగల్ కమిషనర్ అఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశానుసారం జులై 1 2025 నుండి జులై 31.2025 వరకు జరిగిన ఆపరేషన్ ముస్కాన్ 11వ విడత పై సమీక్ష మరియు కార్యచరణ అంశంపై సుబేదారిలోని అసంత భవన్ నందు యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ ఇన్స్పెక్టర్ జె. శ్యాంసుందర్ అధ్యక్షతన ఎఫ్ ఎం ఎం సాంఘిక సేవా సంస్థ సంయుక్తంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా హాజరైన వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాల నుండి వచ్చిన పోలీసు, మహిళా శిశు సంక్షేమ శాఖ, బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, ఎన్జీవోస్ మరియు ఇతర ప్రతినిధులతో ముఖ్య అతిథి ఎన్ రవి అడిషనల్ డి సి పి మాట్లాడుతూ అందరి సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా 177 మంది పిల్లల్ని సంరక్షించడం జరిగిందని అదేవిధంగా రానున్న రోజుల్లో మళ్లీ ఈ పిల్లలు బాల కార్మికులుగా మారకుండా వారికి ఎటువంటి పునరావాస కార్యక్రమాలు చేపట్టాలని పూర్తిగా ప్రణాళికలు సిద్ధం చేయాల్సిందిగా వివిధ శాఖల అధికారులకు సూచించడం జరిగింది. ఈ సందర్భంగా ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగస్వాములైన టీం సభ్యులందరికీ ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, అసిస్టెంట్ కమిషనర్ అఫ్ లేబర్ ఆఫీసర్ వినోద, యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ ఇన్స్ పెక్టర్ జె శ్యాంసుందర్, కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి వెంకన్న, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వరంగల్ చైర్ పర్సన్ వసుధ, జనగామ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ ఉప్పలయ్య, హనుమకొండ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ సుధాకర్, బాలల సంరక్షణ విభాగం అధికారులు ఎస్ ప్రవీణ్ కుమార్, రవికాంత్, కార్మిక శాఖ అధికారులు చాణిక్య, రజిత, రాజకుమారి తదితరులతో పాటు సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్లు ఎర్ర శ్రీకాంత్ బత్తుల కర్ణ తదితరులు పాల్గొన్నారు. అందరికి ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది.

# సైబర్ జాగరుకత దినోత్సవం అవగాహన సదస్సు





**హన్మకొండ ఆగస్టు 06(పిసిడబ్ల్యు న్యూస్):** హనుమకొండ జిల్లా హాసన్ పర్తి మండలం అనంత సాగర్ లో గల సుమతి రెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్, తెలంగాణా సైబర్ సెక్యూరిటీ బ్యూరో, వరంగల్ ఆధ్వర్యంలో సైబర్ జాగరుకత దినోత్సవం అవగాహన సదస్సులో సైబర్ క్రైం డిఎస్పి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సైబర్ నేరాలు మరియు ఆన్లైన్ భద్రత గురించి అవగాహన కల్పించి మరియు సైబర్ నేరాలైన డిజిటల్ అరెస్ట్ ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్ మరియు సైబర్ క్రైమ్ సోషల్ మీడియాలో జరగకుండా వాటి అవగాహన పెంపొందించే విధంగా పోటీలు నిర్వహించడం జరిగింది క్విజ్, నాటకం, షార్ట్ వీడియో మరియు రిలీజ్ పోస్టర్ మొదలగు పోటీలలో సైబర్ నేరాలు ఆన్లైన్ భద్రత అనే అంశంపై పోటీలు నిర్వహించడం జరిగింది. ఉత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థినిలకు బహుమతులు, ప్రశంసా పత్రాలతో ప్రోత్సహిం చారు. అంతేకాకుండా డిజిటల్ అరెస్ట్ నకిలీ పెట్టుబడుల పేరిట మోసాలు, ఆన్లైన్ నకిలీ కరెంట్ బిల్ మోసాలు, లోన్ యాప్స్, సైబర్ కాల్స్, ఏపీకే ఫైల్స్ మరియు సోషల్ మీడియా నందు ప్రకటనలకు సంబంధించి క్రెడిట్ కార్డ్ డెబిట్ కార్డ్ వివరాలతో డబ్బులు ఖాళీ చేస్తున్న విషయమై, ఫోటోలు మార్చేసి కొరియర్ సంస్థ నుండి ఫోన్ కాల్స్ మొదలగు అంశాలలో జరిగే మోసాల విధానం గురించి మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మరియు సైబర్ క్రైం బారిన పడితే రిపోర్టు చేసే విధానం గురించి సైబర్ క్రైమ్ సిబ్బంది వారు విద్యార్థులకు సవివరంగా వివరించారు. ఇట్టి కార్యక్రమంలో సైబర్ క్రైమ్ సంబంధించి 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి రిపోర్ట్ చేయాలి లేదా www.cybercrime.gov.in అను వెబ్సైట్ నందు రిపోర్ట్ చేయాలని, ప్రతి స్టేషన్ నందు ప్రత్యేకంగా సైబర్ వారియర్స్ ను ఎంపిక చేసి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్ డిఎస్పి కలకోట గిరి కుమార్ ఇన్స్పెక్టర్ యాసీన్, ఎస్సైలు చరణ్ అండ్ శివలు మరియు సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# కులగణనతో దేశానికి తెలంగాణ రోల్ మాడల్

## • 42శాతం రిజర్వేషన్తలో వారికి అండగా నిలబడ్డాం • బిసి కోటా బిల్లును తొక్కిపెట్టిన మోడీ ప్రభుత్వం • ఢిల్లీ మహాధర్నాలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



**న్యూఢిల్లీ,ఆగస్టు 06 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో కులగణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లులు ఆమోదించామని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ అన్నారు. కులగణన చేసి దేశానికే తెలంగాణ రోల్ మోడల్గా నిలిచిందన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఆమోదించి పంపిన బీసీ కోటా బిల్లులను ప్రధాని మోడీ నాలుగు నెలలుగా తొక్కిపెట్టారని విమర్శించారు. బీసీ కోటా బిల్లులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపితే రాహుల్ గాంధీకి క్రెడిట్ వస్తుందని ప్రధాని మోడీ భయమని ఎద్దేవా చేశారు.ఢిల్లీలో టీ-పీసీసీ చేపట్టిన బీసీ మహాధర్నా చూసైనా కేంద్రంలోని మోడీ సర్కార్ కు కనువిప్పు కలగాలని..మోడీ తల్చుకుంటే సాయంత్రాని కే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అవుతాయని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేస్తూ టీ-పీసీసీ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర మహాధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. బీసీ కోటా బిల్లు తేవటం చారిత్రాత్మకమన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయం తీసుకున్న మొనగాడు సీఎం రేవంత్ రెడ్డి అని.. ఆయన చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. బీసీ కోటా బిల్లుతో మోడీ పరేషాన్లో ఉన్నారని అన్నారు. ఇన్నాళ్లు బీసీలకు రిజర్వేషన్లు అడిగితే ఏ లెక్కన అడుగుతున్నారని అన్నారు. ఇప్పుడు కుల గణన చేసి ఆ లెక్కల ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలని అడుగుతున్నామన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం తెలంగాణలో కులగణన చేసి అసెంబ్లీలో ఆమోదించామని.. ఇప్పుడు దేశంలోని బీసీలంతా తెలంగాణ వైపు.. రేవంత్ వైపు చూస్తున్నారన్నారు. రాహుల్ గాంధీ ఎక్కడ మాట్లాడినా.. తెలంగాణ వైపు చూడండి.. రేవంత్ వైపు చూడండి అని చెప్తున్నారని అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బీసీ కోటా బిల్లులను నాలుగు మాసాలుగా కేంద్ర ప్రభుత్వం తొక్కిపెట్టిందని ఫైర్ అయ్యారు. మోడీకి బీసీల బాధ తెలియాలనే ఢిల్లీలో మహాధర్నా చేపట్టామని తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఎప్పుడైనా పనిచేసి గెలిచారా..? ఎప్పుడూ రాముడు, హనుమంతుడు పేరు చెప్పి గెలవాలని చూస్తారని విమర్శించారు. మేము కూడా దేవుళ్లను పూజిస్తాం కానీ దేవుని పేరుతో రాజకీయం చేయం ఓట్లు- అడగమన్నారు. బీజేపీ ముస్లింల పేరు చెప్పి బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవాలని చూస్తోంది. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేకనే ఇలాంటి సొల్లు కబుర్లు చెబుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ బీసీ అని ఓట్లేయించుకున్న బండి సంజయ్.. కిషన్ రెడ్డి మాట వింటు-న్నాడని విమర్శిం చారు. బీసీలకు మద్దతుగా రెడ్డిలు, బ్రాహ్మణులు, ఎస్సీలు.. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చారు. కానీ తెలంగాణ బీజేపీ బీసీ నేతలకు ఎందుకు ముందుకు రావడం లేదని నిలదీశారు. ఢిల్లీలో కాంగ్రెస్ మహాధర్నా చూసైనా కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లులకు ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. మోడీ సర్కార్ బిల్లులకు ఆమోదం తెలిపే వరకు మా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# ఆచార్య కొత్తపెల్లి. జయశంకర్ సార్ జయంతి వేడుకలు

## • కె. సుష్మ, పరకాల కమిషనర్







**పరకాల, ఆగస్టు 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ సిద్ధాంతం స్ఫూర్తి ప్రధాత ఆచార్య కొత్త పిల్ల, జయశంకర్ సార్ జయంతి వేడుకలు పరకాల మునిసిపాలిటీ కార్యాలయము నందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భముగా కమిషనర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్ళు అర్పించి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల హక్కుల కోసం ఏర్పాటు చేసి, తన జీవితం మొత్తం తెలంగాణ సాధనకు అంకితమై పనిచేసారు. జయశంకర్ సార్ నిబద్ధత మరియు సమయపాలన నేటికి ప్రజలకు స్ఫూర్తి దాయక మన్నారు. ఈ కార్యక్రమంలో కణషనర్తో పాటు కార్యాలయ ఉద్యోగ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# మద్యం సేవించి వాహనాలు నడపరాదు:ఎస్ఐ షాఖాన్.



**రేగొండ,ఆగస్టు 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** మద్యం సేవించి వాహనాలు నడప రాదని రేగొండ రెండో ఎస్ఐ షాఖాన్ తెలిపారు.ఈ మేరకు ఆయన బుధవారం మండల కేంద్రంలోని ఇందిరమ్మ బొమ్మ కూడలి వద్ద వాహనదారులను బ్రీత్ అనలైజర్ తో తనిఖీ చేపట్టారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహనదారులను చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం తాగి వాహనాల నడిపి రోడ్డు ప్రమాదాలకు గురి కావద్దని కుటుంబాలను రోడ్డుపాలు చేసి జీవితాలను అర్ధాంతరంగా ముగించవద్దని ఆయన కోరారు.

# ఘనంగా మాజీ ఎంఎల్ఏ పెద్ది జన్మదిన వేడుకలు



**నర్సంపేట, ఆగష్టు 06, (పీసీడబ్ల్యూ న్యూస్):** చెన్నారావుపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న ఆధ్వర్యంలో నర్సంపేట అభివృద్ధి ప్రదాత,పేదల పెన్నిధి, తెలంగాణ ఉద్యమ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి ఘనంగా జన్మదిన వేడుకలు,ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న మాట్లాడుతూ చెన్నారావుపేట మండలంలో అన్ని గిరిజన గ్రామాలలో సిసి రోడ్లు, బీటి రోడ్లు.బ్రిడ్జిలు, మహిళా సంఘాల భవనాలు, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు. కార్యకర్తలకు,నాయకులు. హాస్పటల్లో ఉన్నారు అన్న అంటే ముందే ఎల్ ఓ సి ఇప్పిచ్చే వారు నేనున్నా అని భరోసా ఇచ్చే నాయకుడు, మరియు అలాంటి నాయకుడు మనకు దొరకడం మన అదృష్టంగా భావించాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, సొసైటీ చైర్మన్,మండల ఉపాధ్యక్షులు,మండల అధికార ప్రతినిది,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు,సొసైటీ డైరెక్టర్లు,మండల ప్రధాన కార్యదర్శిలు, మండల ప్రచార కార్యదర్శిలు,కార్యదర్శులు,మండల యూత్ ప్రెసిడెంట్, మండల మాజీ ప్రజా ప్రతినిధులు,మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపీటీసీలు,మండల సోషల్ మీడియా ఇన్చార్జ్,అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు, మాజీ వార్డ్ మెంబర్లు, గ్రామ కమిటీ నాయకులు,మండల నాయకులు,ముఖ్య కార్యకర్తలు,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు.తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బౌతికాయనికి నివాళులర్పించిన ఎమ్మెల్యే మాణిక్ రావు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 06 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని స్థానిక మెథడిస్ట్ చర్చ్ లో గత కొంత కాలంగా పాస్టర్ గా పనిచేస్తున్న సీనియర్ మెథడిస్ట్ పాస్టర్ రేవా .జీవరత్నం గత కొంత కాలంగా అనారోగ్యానికి గురై నేడు స్వర్గస్తులైనారు అనే విషయం తెలుసుకున్న జహీరాబాద్ శాసనసభ్యులు కొన్నింటి మాణిక్ రావు,జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణతో కలిసి వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపి అండగా ఉంటామని మనోధైర్యాన్ని కల్పించారు. ఎమ్మెల్యేతో పాటుగా మాజి సర్పంచ్ చిన్న రెడ్డి ,దీపక్ ,శ్రీనివాస్ ,ప్రవీణ్ మెస్సీ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వీరా అభిమాని శ్రీను....



**గోరి కొత్తపల్లి,ఆగస్టు 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** గోరి కొత్తపల్లి మండలానికి సంబంధించిన మాదాసు శ్రీనివాస్ 2009 లో గండ్ర సత్యనారాయణ రావు మాటలకు ఆకర్షితులై అప్పటినుండి వీరా అభిమానిగా. వెంట తిరిగాడు పార్టీలో నా చురుకుదనం చూసి. నాకు ఉమ్మడి జిల్లాలో 2011 నుండి 2017 వరకుటీ ఎన్ ఎస్ ఎఫ్ కమిటీ ఉపాధ్యక్షుడిగా నియమించారు పార్టీ కార్యక్రమాల్లో మంచి గుర్తింపు తెచ్చుకొని. సత్తన్న ఎమ్మెల్యే గెలుపు కోసం నా వంతు కృషి చేశాను. అభిమానిగా అప్పుడు ఇప్పుడు చివరి వరకు నా వీరాభిమాని అంటున్న శ్రీనివాస్.**పిసిడబ్ల్యూ న్యూస్** రేగొండ..


## డిల్లీలో బీసీల ధర్నా విజయవంతం...





**న్యూఢిల్లీ,ఆగస్టు06(పీసీడబ్ల్యూ న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా, ఉద్యోగ ఉపాధి కల్పన రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును పార్లమెంటులో ఆమోదింప జేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఢిల్లీలోని జంతర్ మంత ర్ వద్ద నిర్వహించిన నిరసన ధర్నా కార్యక్రమం విజయవంత మైంది. ఈ ధర్నాకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాల వారీగా బీసీ నాయకులు భారీగా ఢిల్లీకి తరలి వచ్చారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలోఆ నియోజకవర్గం నుంచి బీసీ నాయకులు హాజరయ్యారు. కోమటిరెడ్డి పద్మారెడ్డితోపాటు పోతుగంటి శ్రీనివాస్, తమ్మనవేణి రాముల యాదవ్, కానిగంటి మల్లికార్జున్, బుర్ర తిరుపతి గౌడ్, వాసాల తిరుపతి, గోపిలు పాల్గొన్నారు.

## కరీంనగర్- జగిత్యాల రోడ్డుపై విరిగిపడిన చెట్టు గంగాధర పోలీసుల తక్షణ స్పందన



**గంగాధర, ఆగస్టు 6 (పీసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ లో కరీంనగర్ నుండి జగిత్యాల వెళ్ళే NH 563 హైవే రోడ్ మధురానగర్ శివారుశివారులో భారత్ పెట్రోల్ బంకు దగ్గర్లో గాలికి రోడ్డు మీద అడ్డంగా బారి చెట్టు విరిగి పడగా రోడ్డు మీద ట్రాఫిక్ జామ్ అవుతుందని సమాచారం తెలుసుకున్న గంగాధర ఎస్సై వంశీకృష్ణ మరియు పోలీస్ సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకొని రోడ్ పైన ఉన్న చెట్టును JCB సహాయంతో చెట్టును పక్కకు తీసి వాహనాల రాకపోకలు తిరిగి పునరుద్ధరించడం జరిగింది.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**రామన్నపేట ఆగస్టు 6 (పీసిడబ్ల్యూ న్యూస్):**రామన్నపేట మండల పరిషత్ కార్యాలయం నందు ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించబడినది. ఇట్టి కార్యక్రమంలో ఎంపీఓ రావుఫ్ అలీ,ఏపీఓ వెంకన్న,కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కమలాకర్,జూనియర్ అసిస్టెంట్లు,టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఆఫీస్ సబ్ ఆర్డినేట్స్ పాల్గొన్నారు.



## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆచార్య జయశంకర్ గారి జన్మదిన ఉత్సవాలు



**గంగాధర, ఆగస్టు 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల గంగాధరలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రిన్సిపాల్ ఎ.సత్యనారాంజనేయ ప్రొఫెసర్ జయశంకర్ గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లు అర్పించారు. తదనంతరం వారు మాట్లాడుతూ ఆరు దశాబ్దాలుగా తెలంగాణ రాష్ట్ర అవశ్యకతను ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తి, తెలంగాణ ఉద్యమ చరిత్రను ప్రపంచ చరిత్రకు అనుసంధానం చేసిన మహోన్నతుడు, మహనీయుడు తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. తన పదునైన ఆలోచనలతో తెలంగాణ పట్ల జరుగుతున్న వివక్షతను ఎదుర్కోవడానికి అనేక ఆలోచనలు, సిద్ధాంతాలను రూపొందించి యావత్ తెలంగాణ ప్రపంచానికి నూరి పోసి తెలంగాణ ఉద్యమ కెరటాలుగా మలిచారని తెలియజేశారు. తెలంగాణకు కావలసిన నీళ్లు, నిధులు నియామకాలపై గొంతు ఎత్తారు. తన జీవితం ఆద్యాంతం ఉద్యమాలకు, తెలంగాణ రాష్ట్ర సాధనకు ధారపోశారు, బంగారు తెలంగాణ కోసం పరితపించారు. కావున ప్రతి విద్యార్థిని ,విద్యార్థులు మహనీయుల చరిత్రలను తెలుసుకుంటూ వారి ఆశయ సాధనకు కృషి చేయాలని వారి సిద్ధాంతాలను మరింత ముందుకు తీసుకువెళ్లాలని ఆ మహనీయుడు కలలుగన్న బంగారు తెలంగాణ సాధించుకోవాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్. ఎస్. ఎస్ .పి. ఓ.ఎల్ .సురేష్, ఏజీఎంసి గోపాల్, అధ్యాపక బృందం జె .ఇందూర,పి. ఇందిరా, రాజ మహేందర్ రెడ్డి, మహేశ్వర్ ,మనోహర్, శేఖర్, రాజు, లైబ్రేరియన్ అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం



**గంగాధర,ఆగస్టు 6(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ ఇంటర్మీడియట్ కళాశాలలో గంగాధర ఎస్సై వంశీకృష్ణ గారు సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై గారు మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలపై అవి ఏ విధంగా జరుగుతున్నాయో వివరించడం జరిగింది.వ్యాపారం, పెట్టుబడి మోసం, పార్ట్-టైమ్ ఉద్యోగ మోసాలు, గుర్తింపు దొంగతనం, అనధికార క్రెడిట్ కార్డ్ వినియోగం, రుణ మోసాలు, నకిలీ రుణ యాప్‌లు ,ఆర్థిక ఉచ్చులు ప్రకటన మోసాలు,ఆన్‌లైన్‌లో డెలివరీ చేయని వస్తువులు/సేవలు, ఆన్‌లైన్ భద్రతా చిట్కాలు - డిజిటల్ ప్రపంచంలో మనల్ని మనం ఎలా రక్షించుకోవడం అనే విషయల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు,విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి రూపురేఖల్ని మార్చడం దురదృష్టకరం

● సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్,మాజీ CDC చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 06 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లాలో తెలంగాణ తల్లి విగ్రహాలు తొలగించవద్దని జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య కు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆవరణలో 02.06.2015 నాడు తెలంగాణ తల్లి విగ్రహాన్ని అప్పటి మంత్రి తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్యేగా చింత ప్రభాకర్, అప్పటి కలెక్టర్ రాహుల్ బొజ్జా,అప్పటి అందోల్ ఎమ్మెల్యే బాబు మోహన్, అప్పటి నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అందరూ కలిసి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించరించారని మాజీ CDC చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి అన్నారు.ఈ దుశ్చర్యకు తెలంగాణ తల్లి కన్నీళ్లు పెడుతుందని తెలంగాణ తల్లి నుంచి బతుకమ్మను దూరం చేశారని విమర్శించారు.ఇది కాంగ్రెస్ వారి కుసంస్కారానికి నిదర్శ నం అని పేర్కొన్నారు.2001లో కేసీఆర్ ఉద్యమ ప్రారంభం తర్వాత తెలుగు తల్లి సెంటిమెంట్, ఆంధ్ర పాలకులు ప్రస్తావించేవారు.ఎవరి తల్లి తెలుగు తల్లి.? అంటూ కేసీఆర్ అడిగేవారన్నారు. ఉద్యమ సమయంలో బీఎస్ రాములు తెలంగాణ తల్లికి రూపాన్ని ఇచ్చే ప్రయత్నం చేశారన్నారు.తెలంగాణ తల్లి విగ్రహాలు తొలగించడాం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు.మూడు సంవత్సరాల కాలంలో మళ్ళీ వచ్చేది బి ఆర్ యస్ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో చింత సాయినాథ్, జీవి శ్రీనివాస్, వీరేశం, ముభిన్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

## వరలక్ష్మీ వ్రత వేడుకలకు ముస్తాబైన శ్రీ మహాశక్తి ఆలయం...

● గురువారం (నేటి) నుంచే ఫల పంచామృత అభిషేకాలు, మంగళద్రవ్యాభిషేకాలు ప్రారంభం ● 8, శుక్రవారం ఉదయం దేవాలయంలో మహాహారతి, ప్రత్యేక పూజలు, సాయంత్రం వరలక్ష్మి వ్రతం





**కరీంనగర్,ఆగస్టు06(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణం చైతన్యపురిలోని ముగ్గురు అమ్మవార్లు శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి ల మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయం వరలక్ష్మి వ్రత వేడుకలకు ముస్తాబైంది. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి ఆశీస్సులతో ఈనెల 7, 8 తేదీల్లో గురువారం, శుక్రవారం రోజున శ్రీ మహాశక్తి దేవాలయంలో ప్రత్యేక ఫల పంచామృతాభిషేకం, మంగళద్రవ్యభిషేకం పూజలు, వరలక్ష్మి వ్రతం ను నిర్వహిస్తున్నారు. 7వ తేదీ గురువారం రోజున సాయంత్రం 7 గంటలకు శ్రీ గణపతి, శ్రీ మహాదుర్గా, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు ఫల పంచామృతాభిషేకం, మంగళద్రవ్యాభిషేకం జరుగుతుందని అలాగే 8వ తేదీ శ్రావణ శుక్రవారం - వరలక్ష్మి వ్రతం సందర్భంగా ఉదయం 7.30 గంటలకు అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ, అనంతరం దూప దీపా నైవేద్యం, మహాహారతి, సాయంత్రం 6.30 గంటలకు వరలక్ష్మి వ్రతము, సామూహిక కుంకుమార్చన అనంతరం తీర్థ ప్రసాద వినియోగం చేపట్టనున్నారు. ఆలయాన్ని మొత్తం పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించనున్నారు. శ్రీ మహాశక్తి దేవాలయంలో వరలక్ష్మి వ్రతానికి ఎంతో విశిష్టత ఉంది. ముఖ్యంగా ఇక్కడి దేవాలయంలో కొలువైన శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని భక్తులు అదృష్ట దేవతగా భావిస్తుంటారు. ఆలయంలో వరలక్ష్మి వ్రతం చేపట్టిన మహిళలకు లక్ష్మీదేవి అనుగ్రహం, సకల సంపదలు, కుటుంబాల శ్రేయస్సు లభిస్తుందని ప్రగాఢంగా విశ్వసిస్తుంటారు. వరలక్ష్మి వ్రతం సందర్భంగా దేవాలయానికి తరలివచ్చే అశేష భక్తులను దృష్టిలో ఉంచుకొని ఆలయ నిర్వహకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఎండతీవ్రత ఉన్నందున త్రాగునీరు, పెండల్స్, కూలర్స్ కూడా ఏర్పాటు చేయనున్నారు. 7, 8 తేదీల్లో శ్రీ మహాశక్తి దేవాలయంలో జరిగే ప్రత్యేక పూజ కార్యక్రమాలు, వరలక్ష్మీ వ్రత వేడుకలకు సమస్త భక్తులు తరలివచ్చి అమ్మవార్ల అనుగ్రహం పొందగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.

## విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



**చిట్యాల, ఆగస్టు.6 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ కారే గారి ఉత్తర్వులు మేరకు చిట్యాల ఎస్సై శ్రవణ్ కుమార్ ఆదేశానుసారం చిట్యాల మండలం వోడితల గ్రామంలో వివేకానంద పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన కార్యక్రమంలో చిట్యాల వుమెన్ ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు ఎవరు కూడా సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని పెట్టుకోరాదని సోషల్ మీడియా ని ప్రైవసీ మూడు ఆన్ చేసుకోవాలని, అపరిచిత వ్యక్తులతో సోషల్ మీడియాలో పరిచయాలు పెంచుకోరాదని, ఎట్టి పరిస్థితిలో ఏపీకే ఫైల్స్ ని డౌన్లోడ్ చేయకూడదని తెలిపారు,ఒక్కొక్క విద్యార్థి ఒక్కో సైబర్ వారియర్ లాగా పనిచేస్తూ సైబర్ నేరాలపై వారి వారి కుటుంబాలకి ఊరిలో ఉన్న అందరికీ తెలియపరచి చైతన్యవంతులను చేయాలని కోరారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 ఆయన నెంబర్ కి కాల్ చేయాలని సూచించారు. వివేకానంద ప్రిన్సిపాల్ గొల్ల సతీష్ కానిస్టేబుల్స్ రంజిత్ రమణలు పాల్గొన్నారు

## మహనీయుల ఆశయాలను నేటి యువత కొనసాగించాలి

**చిట్యాల, ఆగస్టు 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జన్నె యుగేందర్ ఆధ్వర్యంలో కొత్త పెల్లి జయశంకర్ సార్ జయంతి మరియు గద్దర్ వర్ధంతి కార్యక్రమాలను వేర్వేరుగా నిర్వహించడం జరిగింది ముందుగా ఆ మహనీయుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య. టీఎస్ ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు. ఎలుగంటి రాజయ్య.ఏ వై ఎస్ మండల అధ్యక్షులు జర్పి యుగంధర్ వారు మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర సృష్టికర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచి పోయిన జయశంకర్ సార్ గారి జయంతి మరియు తన ఆటపాటతో సమాజాన్ని చైతన్యపరిచి చివరి శ్వాస వరకు ప్రజల పక్షాన నిలిచి తరతరాలకు ఉద్యమ స్ఫూర్తిని అందించిన పోరాట యోధుడు ప్రజా యుద్ధ నౌక గద్దర్ అన్న వారు చేసిన సేవలు మరువలేనివి అని అన్నారు.ఈ సమాజంలో నేటి యువత వారి ఆశయాలను కొనసాగించుటకు ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రచార కార్యదర్శి కట్కూరి రాజు, మండల నాయకులు పాముకుంట్ల చందర్ యువకులు తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ రాష్ట్రంలో నడిచేది ఇందిరమ్మ పాలన కాదు, బకాయల పాలన: ఎమ్మెల్సీ అంజి రెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 06 (పిసిడబ్ల్యూ న్యూస్):** గతంలో సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు, ఎంపిటీసీలు, జెడ్పిటీసీలు, కౌన్సిలర్లు తమ ఊరు అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు కాంట్రాక్టులు చేశారు.ప్రస్తుతం సుమారు రూ.600 కోట్లు బకాయిలు ఉన్నాయి. ఈ రూ.600 కోట్లు తక్షణమే, బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.అదేవిధంగా, రాష్ట్రంలో 54,000 మంది మధ్యాహ్న భోజనం వండే మహిళలకు నెలకు కేవలం రూ.3,000 మాత్రమే ఇస్తున్నారు. ఆ మొత్తం కూడా ఇప్పటివరకు చెల్లించలేదు. వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం.ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు మధ్యాహ్న భోజనం వండే మహిళలకు ప్రస్తుతం ఇస్తున్న రూ.3,000 స్థానంలో కాంగ్రెస్ నెలకు రూ.5,000 ఇస్తుందని హామీ ఇచ్చారు. కానీ, కాంగ్రెస్ గెలిచిన తర్వాత ఇప్పటివరకు రూ.5,000 ఇవ్వడం కాదు కదా కనీసం నెలకు రూ.3,000 కూడా గత ఏడు నెలలుగా చెల్లించలేకపోతున్నారు. ఈ మొత్తాన్ని తక్షణం విడుదల చేయాలి.అదే కాదు, ఎన్నికల ముందు వీరు ఈఎస్ఐ, పిఎఫ్ కూడా ఇస్తాం అని హామీ ఇచ్చారు.కానీ,ఈఎస్ఐ, పిఎఫ్ అమలుకావాలంటే కనీస వేతనం రూ.15,600 ఇవ్వాలి.మధ్యాహ్న భోజన పథకంలో ఖర్చు వాటా 60% కేంద్ర ప్రభుత్వానిది, 40% రాష్ట్ర ప్రభుత్వానిది. కాగా ఇందులో రాష్ట్ర ప్రభుత్వం కనీసం మ్యాచింగ్ గ్రాంట్ కూడా ఇవ్వలేకపోతుంది.మొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త మెను ప్రకటించారు. అయితే, ఆ మెను అమలు



చేసే వారికి కూడా డబ్బులు ఇవ్వలేకపోతున్నారు. మెను సప్లై చేయకపోవడంతో చిన్నపిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నరు. చిన్నపిల్లల ఎదుగుదల,చదువు, మధ్యాహ్న భోజనం ఎంతో ముఖ్యం. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ బకాయిలు భేషరతుగా చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం.గ్రామపంచాయతీలలో కంప్యూటర్ ఆపరేటర్లు పని చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వారికి నాలుగు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడం దారుణం.కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు.. మున్సిపల్ అయినా, గ్రామపంచాయతీలు మున్సిపల్‌లో విలీనం అయినా, కార్పొరేషన్లలో ఉన్నా.. వీరికి కూడా వేతనాలు రావడం లేదు. గ్రామపంచాయతీ సెక్రటరీలు కూడా అవుట్‌సోర్సింగ్‌గా పనిచేస్తున్నారు. వీరికి కూడా జీతాలు ఇవ్వడం లేదు.రాష్ట్రంలో సుమారు 18,000 మంది రేషన్ డీలర్లు ఉన్నారు. వీరికి గతంలో క్వింటాల్‌కు రూ.140 ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పటివరకు ఆ అమౌంట్ ఇవ్వలేదు.ప్రతి నెల రూ.23 కోట్లు అయ్యే ఈ చెల్లింపులు, ఐదు నెలలుగా రూ.115 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి.రేషన్ డీలర్లకు హామీ ఇచ్చిన మొత్తాన్ని తక్షణం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో గతంలో ధర్నా నిర్వహించడం జరిగింది. బిజెపి తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ గారి ఆధ్వర్యంలో ధర్నా చేపట్టడం జరిగింది. కానీ ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రూ.8,158 కోట్లు బకాయిలు పెండింగ్ లోనే ఉంచింది. విద్యార్థుల విద్య, భవిష్యత్తుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆటలు ఆడుతోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంతో కాలేజీలు విద్యార్థులకు,మీరు ఫీజు కట్టండి లేదా ప్రభుత్వం నుండి రీయింబర్స్‌మెంట్ తెచ్చుకోండి అని చెబుతున్నాయి.విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలు ఆడకుండా, ఈ మొత్తాన్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. బకాయిలు చెల్లించకుండా, పెద్ద పెద్ద కాంట్రాక్టులకు మాత్రం ప్రభుత్వం నిధులు కేటాయిస్తోంది. ఇది దారుణం. గ్రామపంచాయతీలలో సర్పంచుల పెండింగ్ బకాయిలతో పాటు, ఆరోగ్యశ్రీ కింద రాష్ట్రంలోని ప్రతి హాస్పిటల్‌కి బకాయిలు ఉన్నాయి. ఆ మొత్తాన్ని కూడా విడుదల చేయాలి.ఆగస్టు వరకు రైతుల భూ సమస్యలు తీరుస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం. ఇటీవలే 'భూభారతి' కార్యక్రమం పెట్టి, కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేసి, పత్రికల్లో ప్రకటనలు ఇచ్చింది. మరి రైతుల సమస్యలు తీరనేలేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

## బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మహా ధర్నా.

- పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్,
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఇండియా బ్లాక్ ఎంపీలు, ఎమ్మెల్యేలు,ఎంఎల్సీలు, కార్యక్రమంలో పాల్గొన్న నీలం మధు ముదిరాజ్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 06 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ ఆ బిల్లు కు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ టీపీసీసీ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బుధవారం మహా ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం నీలం మధు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం జనాభా ప్రాతిపదికన బీసీ లకు 42% రిజర్వేషన్లు కల్పించే దిశగా నిర్ణయం తీసుకుందన్నారు. ఈ మేరకు అసెంబ్లీలో తీర్మానం చేసి ఆ బిల్లును పార్లమెంటు కు పంపిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును ఆమోదించే విషయంలో అలసత్వం చూపడాన్ని నిరసిస్తూ సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ మహేష్ గౌడ్ గార్ల ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమాన్ని చేపట్టారని వివరించారు. బీసీ రిజర్వేషన్ లకు కేంద్ర ప్రభుత్వం ఆమోదించే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం నుంచి కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు..

## రాఖీ పండుగకు ఉప్పల్ ఎక్స్ రోడ్ నుండి తొర్రూర్‌కు ప్రత్యేక బస్సులు నడిపిస్తాం

**వెల్లడించిన తొర్రూర్ టి జి ఎస్ ఆర్ టి సి డిఎం పద్మావతి.**

**ఆర్టీసీని ఆదరించండి సుఖ ప్రయాణాన్ని కొనసాగించండి.**

**ప్రైవేట్ వాహనాలు వద్దు ఆర్టీసీలో ప్రయాణం ముద్దు.**





**తొర్రూరు ప్రతినిధి, ఆగస్టు 6(పిసిడబ్ల్యూ న్యూస్):** అన్నాచెల్లెళ్ల ప్రేమానురాగాలకు ప్రతికగా 9వ తేదీ వస్తున్న రాఖీ పండుగ సందర్భంగా శుక్రవారం నుండి ఆదివారం వరకు హైదరాబాదు ఉప్పల్ ఎక్స్ రోడ్ నుండి తొర్రూర్ బస్టాండ్ వరకు రాఖీ సందర్భంగా స్పెషల్ బస్సులను నడిపిస్తామని తొర్రూర్ డిఎం పద్మావతి పేర్కొన్నారు. రాఖీ పండుగ సందర్భంగా ప్రయాణికులు శుక్రవారం నుండి బయలుదేరే అవకాశాలు ఉన్నాయని ప్రాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఉప్పల్ ఎక్స్ రోడ్ నుండి తొర్రూర్ వరకు స్పెషల్ బస్సులను నడిపించే ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణం చేయకండి ప్రమాదాలను కొనితెచ్చుకోకండి. తొర్రూరు బస్టాండ్ నుండి సూపర్ ఎక్స్ప్రెస్ బస్సులు,9 సూపర్ లగ్జరీ బస్సులు, 2 రాజధాని బస్సులు తొర్రూరు బస్టాండ్ నుండి ప్రతినిత్యం నడుస్తూనే ఉన్నాయి. ఉప్పల్ ఎక్స్ రోడ్ నుంచి వచ్చే రద్దీని బట్టి స్పెషల్ బస్సులను నడిపిస్తామని పేర్కొన్నారు.

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 06 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు మండల పరిధిలోని లకడారం గ్రామంలో మూడు కోట్ల 76 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. హాజరైన ఎంపీడీవో యాదగిరి, రుద్రారం పిఎసిఎస్ చైర్మన్ పాండు,విద్యుత్ శాఖ ఏడి తులసీరామ్, దశరథ రెడ్డి, శ్రీనివాస్, మేరాజ్ ఖాన్, రామకృష్ణ, రవి, తదితరులు పాల్గొన్నారు.**తెలంగాణ సిద్ధాంత కర్తకు ఘన నివాళి.** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గ పటాన్చెరు డివిజన్ పరిధిలో ఏర్పాటుచేసిన తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొని కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి.గూడెం మధుసూదన్ రెడ్డి డాక్టర్ నర్ర బిక్షపతి పటేల్ విజయ్ వెంకటేష్ లడ్డు శీను చందు అశోక్ పార్టీ సీనియర్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.**వీరభద్రీయ కుల సంఘం భవనం శంకుస్థాపన.** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగి గ్రామంలో తెలంగాణ వీరభద్రీయ కుల సంఘం భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. హాజరైన సీనియర్ నాయకులు సిల్వేరి శ్రీనివాస్, మేరాజ్ ఖాన్, రామకృష్ణ, రవి, సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాపురంలో భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ సంబరాలు జరుపుకున్న మహిళలు.

- ఇంటి నుండి బోనంతో బయలుదేరిన మహిళ
- బోనాల మధ్యలో శివసత్తుల పూనకాలు





**తొర్రూరు ప్రతినిధి,ఆగస్టు 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** శ్రావణమాసం అనగానే ముందుగా గుర్తుకు వచ్చేది బోనాల పండుగ. అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారిని మహిళలు ఎంతగానో పూజిస్తారు. ముందుగా హైదరాబాదులో ప్రారంభమైన బోనాల పండుగ అనంతరం తెలంగాణ రాష్ట్రం శ్రావణమాసంలో గ్రామ గ్రామాన బుధవారం లేదా ఆదివారం బోనాల పండుగ జాతరను నిర్వహిస్తారు. ముత్యాలమ్మ దేవతకు ఇష్టమైన నైవేద్యాన్ని వండి మట్టి పాత్రలో పెట్టుకొని పైన దీపంతో ప్రతి ఇంటి నుండి బోనాన్ని ఎత్తుకొని వీధిలోకి వచ్చి అందరూ కలిసికట్టుగా బోనాలను తీసుకువెళుంటే వారి ఆనందానికి అవధులే ఉండవు. మహిళలు కోరుకున్న కోరికలు నెరవేర్చే తల్లి ముత్యాలమ్మ పిల్ల పాపలతో పశువులు,పంటలను చల్లగా చూడాలని మొక్కి మా కోరికలు నెరవేరితే వచ్చే సంవత్సరం ఘనంగా నిర్వహిస్తామని వేడుకుంటామని మహిళలు తెలిపారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని అమ్మాపురం గ్రామపంచాయతీలో గల గ్రామ మహిళలందరూ బుధవారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని మహిళలు పేర్కొన్నారు.

## తెలంగాణ చిన్నమ్మకు ఘన నివాళి అర్పించిన గోదావరి అంజి రెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 06 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం రామచంద్రపురం పట్టణంలో సంగారెడ్డి జిల్లా బి జె పి మహిళా అధ్యక్షురాలు ఎమ్మెల్సీ అంజి రెడ్డి సతీమణి గోదావరి అంజి రెడ్డి ఆద్వర్యంలో డిల్లీ మాజీ ముఖ్యమంత్రి, దౌత్యవేత్త, భారత న్యాయవాది, తెలంగాణ చిన్నమ్మ సుష్మా స్వరాజ్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.సుష్మాస్వరాజ్ మన మధ్య లేకున్నా తెలంగాణ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా తెలంగాణ చిన్నమ్మ గా నిలిచిపోతుంది అని ఆమెను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి. జిల్లా ప్రధాన కార్యదర్శి కోల్కూర్ రాజశేఖర్ రెడ్డి. నందా రెడ్డి. లక్ష్మణ్ గౌడ్. రాజేశ్వరి, మల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## హాస్పిటల్‌కు అయ్యే ఖర్చులను పూర్తిగా నేనే భరిస్తా...

**- సదాశివపేట టౌన్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ నర్సింలును పరామర్శించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 06 (పిసిడబ్ల్యూ న్యూస్):** సదాశివపేట కు చెందిన బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ నర్సింలును సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురై సంగారెడ్డి పట్టణంలోని గోకుల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నర్సింలు ను బుధవారం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పరామర్శించారు.నర్సింలు ఆరోగ్య పరిస్థిని డాక్టర్లకు అడిగి ఎమ్మెల్యే తెలుసుకున్నారు.అనారోగ్యానికి సంబంధించిన వివరాలను కుటుంబ సభ్యులకు అడిగితెలుసు కున్నారు. అధైర్య పడద్దని అండగా ఉంటామని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ భరోసా కల్పించారు. హాస్పిటల్ కి అయ్యే ఖర్చులను పూర్తిగా తానే భరిస్తానని చింతా ప్రభాకర్ తెలిపారు.

## అలైట్ డయాగ్నొస్టిక్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 06 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి నియోజకవర్గం సదాశివపేట పట్టణంలో అత్యాధునిక పరికరాలతో ఏర్పాటు చేసిన ఇలైట్ డయాగ్నస్టిక్ సెంటర్ ను ముఖ్యఅతిథిగా హాజరై సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రారంభించారు.పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని తక్కువ ధరకే ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని నిర్వాహకులకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సూచించారు.నిర్వాహకులు ఎమ్మెల్యే ని శాలువాతో సన్మానించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాసాల బుచ్చిరెడ్డి,రాములు గౌడ్,చింత సాయినాథ్, సుధీర్ రెడ్డి,ఆంజనేయులు,వీరేశం తదితరులు పాల్గొన్నారు

# తొర్రురు పట్టణంలో ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు




**తొర్రూరు ప్రతినిధి,ఆగస్టు 6(పిసిడబ్ల్యూ న్యూస్):**మహబూబాబాద్ జిల్లా, తొర్రురు పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవం కోసం జీవితాంతం పోరాడిన ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ జయంతిని ఘనంగా బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అన్నారం రోడ్డులో ఉన్న జయశంకర్ సర్కిల్ వద్ద గల విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన ఝాన్సి రాజేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, సామాజిక సేవకులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు. జయశంకర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పిస్తూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఆయన పాత్రను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా లిఝాన్సి రాజేందర్ రెడ్డి ప్రసంగిస్తూ ఆచార్య జయశంకర్ జీవితమంతా విద్యారంగానికి, తెలంగాణ ప్రజల హక్కుల సాధనకే అంకితమయ్యారు. ఆయన కలలు కన్న తెలంగాణను గౌరవంగా ముందుకు తీసుకెళ్లే బాధ్యత మనందరిపై ఉంది అని పేర్కొన్నారు. జయశంకర్ ఆలోచనలు, సిద్ధాంతాలు కొత్త తరం యువతకు స్ఫూర్తిగా నిలవాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పట్టణ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, సంఘ సంఘాల ప్రతినిధులు, ప్రజానీకం పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానంతో మహా ధర్నాలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎమ్మెల్యేయశస్విని రెడ్డి






**తొర్రూరు ప్రతినిధి,ఆగస్టు 6(పిసిడబ్ల్యూ న్యూస్):**ఢిల్లీ జంతర్ మంతర్‌లో బీసీలకు న్యాయమైన 42 శాతం రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మహాధర్నా నిర్వహించబడింది. టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆహ్వాన మేరకు ఈ ధర్నా చేపట్టబడింది.ఈ మహాధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ ఇంచార్జ్ శ్రీ మీనాక్షి నటరాజన్ హాజరై నాయకత్వం వహించారు. రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు, టీపీసీసీ ప్రముఖులు, బీసీ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్దఎత్తున ఈ ధర్నాలో పాల్గొన్నారు. ఈ మహాధర్నాలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి కూడా పాల్గొని బీసీల హక్కుల సాధన కోసం తమ మద్దతును ప్రకటించారు.ఈ సందర్భంగా యశస్విని రెడ్డి ప్రసంగిస్తూ బీసీలకు న్యాయమైన 42 శాతం కోటా కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కనబరుస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించడమే కాకుండా, దేశవ్యాప్తంగా బీసీ హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతోంది. బీసీల హక్కులు రావాల్సిందే అని పేర్కొన్నారు.ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ప్రసంగిస్తూ బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించకుండా దేశ అభివృద్ధి సాధ్యం కాదు. కాంగ్రెస్ పార్టీ బీసీల హక్కుల కోసం రాజీ పడదని, కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు ఈ పోరాటాన్ని దేశవ్యాప్తంగా విస్తరిస్తామని హితవు పలికారు.ఈ ధర్నాలో తెలంగాణ రాష్ట్రం నుండి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, మహిళా నేతలు, యువజన ప్రతినిధులు, బీసీ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని బీసీలకు 42 శాతం కోటా మా హక్కు బీసీలకు న్యాయమైన ప్రాతినిధ్యం కావాలి వంటి నినాదాలతో జంతర్ మంతర్ ప్రాంగణాన్ని మార్మోగించారు కాంగ్రెస్ నాయకులు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి: తోలుపు నూరి కృష్ణ గౌడ్



**అంబర్ పేట్,ఆగస్టు 6(పిసిడబ్ల్యూ న్యూస్):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన బిసి బిల్లు ధర్నా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులతో ఢిల్లీలో ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపు నూరి కృష్ణ గౌడ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోనే ఏ ముఖ్యమంత్రి బీసీల రిజర్వేషన్లు ప్రకటించలేదని అగ్రత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని, బిజెపి పార్టీ బీసీ రిజర్వేషన్ బిల్లును ఈ పార్లమెంటు సమావేశంలో అమలు చేయాలని తెలిపారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పార్టీలకు అతీతంగా పోరాటం చేసి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫాయిమ్, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పిసిసి ప్రధాన కార్యదర్శి నాగభూషణం, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చెర్లపాలెం గ్రామంలో అబయజనేయ స్వామి విగ్రహ పునఃప్రతిష్ఠాపన

## ● మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డితో తనయుడు




**తొర్రూరు ప్రతినిధి,ఆగస్టు 6(పిసిడబ్ల్యూ న్యూస్):**మహబూబాబాద్ జిల్లా,తొర్రురు మండలంలోని చెర్లపాలెం గ్రామంలో శ్రీ అబయజనేయ స్వామి వారి ఆలయ విగ్రహ పునఃప్రతిష్ఠాపన మహోత్సవం బుధవారం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించబడింది. ఈ మహోత్సవం సందర్భంగా నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాన్ని టీపీసీసీ ఉపాధ్యక్షురాలుఝాన్సి రాజేందర్ రెడ్డి దంపతులు, వారి తనయుడు రాజరామ్మోహన్ రెడ్డి ప్రత్యేక అతిథులుగా హాజరై ప్రారంభించారు.అనంతరం, ఝాన్సి రాజేందర్ రెడ్డి దంపతులుస్వయంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొని స్వామి వారి దర్శనం చేసుకుని అన్నప్రసాదం స్వీకరించారు.ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి ప్రసంగిస్తూఅన్నదానం మహాపుణ్య కార్యం. స్వామివారి ఆశీస్సులతో ఈ పునఃప్రతిష్ఠ మహోత్సవాన్ని నిర్వహిస్తూ గ్రామ ప్రజలకు అన్నప్రసాదం అందించడంలో భాగస్వాములు కావడం మాకు గర్వకారణం అని తెలిపారు. గ్రామ ప్రజల ఐక్యత, భక్తిశ్రద్ధలు అలవోకగా కనిపిస్తున్నాయని, ఇలాంటి కార్యక్రమాలు గ్రామ సమాజాన్ని మరింత శక్తిమంతంగా తయారుచేస్తాయని వారు పేర్కొన్నారు. ఆధ్యాత్మికతతో పాటు సేవా కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ మహా అన్నదానం ద్వారా స్వామి వారి కృప గ్రామానికి, గ్రామస్థులకు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువజన నాయకులు, మండల స్థాయి నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం ఉదయం నుండి సాయంత్రం వరకు నిరంతరం సాగింది.ఈ మహోత్సవంతో చెర్లపాలెం గ్రామం ఆధ్యాత్మికతతో కళకళలాడింది..

# చిలుకోయలపాడులో అంగరంగ వైభవంగా శ్రావణ మాసం బోనాల పండుగ



**మహబూబాబాద్, ఆగస్టు 6 (పీసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** శిరోల్ మండలం చిలుకోయలపాడులో శ్రావణ మాసం బోనాల పండుగను గ్రామ ప్రజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు . తెలంగాణ సంస్కృతి , సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాలను మహిళలు భక్తి శ్రద్దలతో తయారుచేసి డప్పు వాయిద్యాలతో, ఊరేగింపుగా వెళ్లి గ్రామ దేవత అయినటువంటి ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో ఉన్న అమ్మవారికి నైవేద్యం సమర్పించి బోనాలతో మొక్కులు చెల్లించి ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలతో , సిరి సంపదలతో , పాడిపంటలతో , సుఖ సంతోషాలుగా ఉండాలని వేడుకున్నారు . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు .

# మరొకసారి మనత్వం చాటుకున్న కొత్త జయపాల్ రెడ్డి.

**గంగాధర, ఆగస్టు 6 (పీసిడబ్ల్యూ న్యూస్):**కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో గత కొన్ని రోజుల క్రితం ఆత్మహత్యయత్నంకి ప్రయత్నించిన లక్ష్మిదేవిపల్లి తాజా మాజీ సర్పంచ్ భర్త రవి ని పరామర్శించిన 30 వేలు ఆర్థిక సాయం అందించిన మైత్రి ఛానల్ చైర్మన్ కొత్త జపాల్ రెడ్డి అన్న గారు కుటుంబాన్ని ఎల్లవేళలా అండ ఉంటానని భరోసా ఇచ్చారు .గంగాధర మండలం లక్ష్మిదేవి పల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ తాళ్ళ విజయలక్ష్మి భర్త రవి గత గ్రామభివృద్ధి కోసం అప్పులు తెచ్చి పనులు చేయించారు.సకాలం లో బిల్లులు చెల్లించక పోవడం వల్ల అప్పులు తెచ్చి పనులు చేసిన సర్పంచులు ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు ఈ నేపథ్యం లో చేసిన పనులకు ప్రభుత్వం బిల్లులు చెల్లించకుండా మోసం చేసిందని ఆర్థిక ఇబ్బందులు భరించలేక తీవ్ర మనస్థాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేశారు.. అందుబాటులో లేకపోవడంతో ఈరోజు వారి ఇంటికెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.



# పేదలకు సంక్షేమ పథకాలు అందించే పార్టీ బిజెపి : బేతి సుభాష్ రెడ్డి




**ఉప్పల్, ఆగస్టు 6(పిసిడబ్ల్యూ న్యూస్):**ఉప్పల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బిజెపి నాయకులు బేతి సుభాష్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. హబ్సిగూడ డివిజన్ బిజెపి పార్టీ నాయకులు శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భేతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదంతో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం అందించిన ఘనత బిజెపి పార్టీకే దక్కుతుందని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికై ఎన్నో సంక్షేమ పథకాలను నరేంద్ర మోడీ అందించారని, రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీ జెండాను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పై ఎగరవేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు నంది కంటి శివ, కోకల సత్యనారాయణ,పెంటవెల్లి వెంకన్న, నాగరాజు,అశోక్, బిఎస్ఎన్ఎల్ గణేష్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కరాటే పోటీల్లో రాణించిన శ్రీ చైతన్య విద్యార్థి అన్విత్ పటేల్



**హైదరాబాద్, ఆగస్టు 6(పిసిడబ్ల్యూ న్యూస్):**బెంగళూర్ లో ఇటీవల జరిగిన 13వ షోటోఖాన్ జాతీయ స్థాయి కరాటే పోటీల్లో శ్రీ చైతన్య స్కూల్ బర్కత్ పుర బ్రాంచ్ 8వ తరగతి విద్యార్థి లక్కాకుల అన్విత్ పటేల్ తెలంగాణ రాష్ట్రం తరపున జీవీఆర్ కరాటే అకాడమీ ద్వారా కటా, కుమితి విభాగాల్లో పాల్గొని రెండు గోల్డ్ మెడల్స్ సాధించారు. అకాడమి విద్యార్థులతో కలిసి ఓవరాల్ ఛాంపియన్ షిఫ్ ను కైవసం చేసుకున్నారు. బుధవారం బర్కత్ పుర లోని శ్రీ చైతన్య స్కూల్లో ప్రిన్సిపాల్ రూబీనా విద్యార్థి అన్విత్ పటేల్ ను సత్కరించి అభినందించారు. స్కూల్ డీన్ రమేష్, సీ బ్యాచ్ ఇంచార్జ్ గాయాత్రి, టీచర్స్ కె.క్రిష్ణకుమారి, మహేశ్వరి పాల్గొన్నారు.

# లార్వా నిలువలపై అపరాధ రుసుము విధింపు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,ఆగస్టు 6,(పిసిడబ్ల్యూ న్యూస్):** సీజనల్ వ్యాధుల అవగాహనలో భాగంగా మల్లాపూర్ డివిజన్ లో బుధవారం ప్రధాన రహదారి పక్కన ఉన్న టైర్ల షాపులో టైర్లల్లోని వర్షపు నీటి లోని లార్వా పై అవగాహన కల్పిస్తూ టైర్లలోని లార్వాను తొలగించి టైర్ షాప్ యజమానికి అపరాధ రుసుము కింద పదివేల రూపాయల రుసుము విధించడం జరిగిందని అధికారులు తెలిపారు. డిసీ జగన్, ఏఎమ్ హెచ్ఓ , మధుసూదన్ రావు, ఎంటమాలజీ ఏఈ డి. రమేష్,సూపర్వైజర్ కనకరాజు, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన కొత్త జైపాల్ రెడ్డి.

**గంగాధర ఆగస్టు 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని లక్ష్మీదేవి పల్లి గ్రామంలో ఆపదలో ఆపద్బాంధవుడు కొత్త జయపాల్ రెడ్డి అన్న లక్ష్మీదేవి పల్లి గ్రామానికి చెందిన పొన్నం శ్రీనివాస్ గౌడ్ తాడిచెట్టు పడి తీవ్రంగ గాయపడ్డాడు వారి ఇంటికెళ్లి వారిని పరామర్శించి 20వేలు ఆర్థిక సాయం అందించారు.



# గద్దర్ స్ఫూర్తిని యువతరం కొనసాగించాలి

**● ప్రొఫెసర్ కంచ ఐలయ్య షెఫర్డ్ ● ఘనంగా గద్దర్ రెండవ వర్ధంతి సభ ● పాల్గొన్న ప్రముఖులు, మేధావులు, కవులు, కళాకారులు**

**● త్వరలో వరంగల్ నగరంలో గద్దర్ విగ్రహా ఏర్పాటు ● మద్దతు తెలిపిన ప్రజా సంఘాలు**





**హనుమకొండ, ఆగస్టు 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజాయుద్ధనౌక గద్దర్ స్ఫూర్తిని ఈ తరం కొనసాగించాలని ప్రముఖ అంతర్జాతీయ రచయిత ప్రొఫెసర్ కంచ ఐలయ్య షెఫర్డ్ పిలుపునిచ్చారు. బుధవారం హనుమకొండ జిల్లా కేంద్రం హరిత కాకతీయ హొటల్లో గద్దర్ గళం ఆధ్వర్యంలో ప్రముఖ కవి, రచయిత, కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత డాక్టర్ పసునూరి రవీందర్ అధ్యక్షతన జరిగిన గద్దర్ వర్ధంతి సభలో ప్రొ. కంచ ఐలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. భారతదేశ సాంస్కృతిక చరిత్రలో చెరగని స్థానం గద్దర్ ది అని, ఆయన జీవించి ఉన్నంత కాలం ప్రజల కోసమే పాటుపడ్డాడని, పాటలతో ప్రజలని చైతన్యం చేశాడని, ముఖ్యంగా గద్దర్ స్ఫూర్తిని భావితరాలు అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన తొలి రోజుల్లో బుల్లెట్ ను నమ్ముకున్నప్పటికీ, ఆ తరువాత అంబేద్కర్ మార్గంలోకి వచ్చి బ్యాలెట్ ని మాత్రమే నమ్మాడని, భారత రాజ్యాంగం ప్రవచించిన విలువలతో ఆయన జీవించాడని, ఆయన స్ఫూర్తిని, మార్పును ఈ తరం అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. శ్రమ, చాకిరి నుండి పాటలు పుడతాయని, ఉత్పత్తి కులాల నుండి మాత్రమే సంపద పుడుతుందని, ఏ సంపద సృష్టించని పూజారి వర్గం కేవలం ఇతరుల మీద ఆధారపడి మాత్రమే జీవిస్తున్నదని, బహుజనుల శ్రమ నుండి సంపద, పాటలు పుట్టాయని అవే గద్దర్ కు స్ఫూర్తిని అందించాయని అన్నారు. ఈ మౌలిక సూత్రాన్ని అర్థం చేసుకున్నప్పుడు మాత్రమే గద్దర్ మనకు అర్థమవుతాడని ప్రొఫెసర్ కంచ ఐలయ్య అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న మరొక అతిథి సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి మాట్లాడుతూ ఈ దేశంలో చదువుకున్న వాళ్లే ప్రజలని మోసం చేశారు కానీ చదువురాని నిరక్షరాస్యులే ఏ మోసం తెలియని వారని, అలాంటి కష్ట జీవులనే గద్దర్ నమ్మాడని, అదే విషయాన్ని పాటలు కట్టి పాడాడని, తెలంగాణ విముక్తి కోసం పాటుపడిన గద్దర్ కృషి మరువలేనిదని అన్నారు. ఆయన శరీరంలో ఆరు బుల్లెట్లు దిగినప్పటికీ శరీరంలో ఒక బుల్లెట్ పెట్టుకొని కూడా ఆయన చావుకు వెరవకుండా చివరి వరకు ఆయన ఉద్యమాన్ని కొనసాగించి, ప్రజల పక్షాన తన పాటని కొనసాగించిన గొప్ప దీరుడని అన్నారు. ఆయన స్ఫూర్తిని ఇవాళ ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత దేశ పాలకుల మీద ఉందని గుర్తు చేశారు. ఈ వర్ధంతి సభకు గౌరవ అతిథిగా విచ్చేసిన గద్దర్ గళం ఫౌండర్ చైర్మన్ కొల్లూరి సత్తయ్య మాట్లాడుతూ గద్దర్ పోషించిన పాత్ర మరువలేనిదని, ఆయన స్ఫూర్తిని శాశ్వతం చేసేందుకు గద్దర్ గళం శాయశక్తుల కృషి చేస్తున్నదని అందులో భాగంగా తెలంగాణ ఉమ్మడి పది జిల్లాల్లో గద్దర్ విగ్రహాలు నెలకొల్పేందుకు ప్రయత్నిస్తున్నదని అన్నారు. చారిత్రక జిల్లా అయిన వరంగల్లో గద్దర్ విగ్రహం ఏర్పాటుకి గద్దర్ గళం కృషి చేస్తున్నదని, గద్దర్ పేరుమీద ప్రభుత్వం ప్రతి జిల్లాలో గద్దర్ కళాక్షేత్రాలు ఏర్పాటు చేయాలని, గద్దర్ కల్చరల్.యూనివర్సటీని ఏర్పాటు చేయాలని, గద్దర్ పేరుని మెదక్ జిల్లాకు పెట్టాలని, గద్దర్ స్మృతి వనాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. త్వరలోనే వరంగల్లో గద్దర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ మాట్లాడుతూ గద్దర్ స్ఫూర్తితో బి.సి ల చైతన్యం కోసం పోరాటం చేస్తున్నానని, తెలంగాణ ఉద్యమంలో, మహాజన సమాజం, టిమాస్, బిఎల్ఎఫ్ లో గద్దర్ తో పాటు పనిచేశానని, గద్దర్ అన్న ఇచ్చిన పల్లె పల్లెకు పాట పార్లమెంటుకు బాట స్ఫూర్తితో 75 ఏండ్లుగా చట్టసభల్లో వాటా లేని బి.సి సమాజాన్ని చైతన్యం చేస్తున్నట్లు చెప్పారు. గద్దర్ అన్న చివరిగా ఇచ్చిన పిలుపు బానిసలారా లెండిరా ఈ బానిస బతుకులు వద్దురా అనే నినాదంతో బి.సి లను చైతన్యం చేస్తున్నానని, సకల సామాజిక రంగాల్లో జనాభా దామాషా ప్రకారం వాటా సాధించిన నాడే గద్దర్ కు నిజమైన నివాళని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు టిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కన్నం సునిల్, టిజివిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడ రంజిత్ కుమార్, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, బిఎస్ఎఫ్ కాడపాక రాజేందర్, రామంచ శ్రీను, ప్రొఫెసర్ వీరస్వామి, ఆస్నాల శ్రీనివాస్, నున్న అప్పారావు, న్యాయవాదులు చిల్ల రాజేంద్రప్రసాద్, బండి మొగిలి, ప్రభంజన్, ఎగ్గడి సుందర్ రామ్ వివిధ సంఘాల నాయకులు యాదవరెడ్డి, ఇమాన్యుయల్, టి.ఎన్.స్వామి, తాడిశెట్టి క్రాంతికుమార్, మన్నే బాబురావు, రామంచ భరత్, తాళ్ల సునీల్, సింగారపు అరుణ, బుంగ జ్యోతి, సద్గుణ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ముసుగులో కాంగ్రెస్ మతపరమైన ఆటలు..!

**● జంతర్ మంతర్‌కు బీసీలు కరువై, పేమెంట్ ప్రదర్శకులు ● 42శాతం రిజర్వేషన్ అంతా నాటకం ● ముస్లింల రిజర్వేషన్‌కి బీసీ ముసుగు**

**● మీడియా సమావేశంలో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు**



**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 6 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్రంలో బీసీ హక్కుల పేరిట మత రాజకీయాలకు దారితీసే కుట్రను కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తోందని, బీసీల హక్కులను ముసుగుగా ఉపయోగిస్తూ ముస్లింలకు రిజర్వేషన్ కల్పించాలనే అజెండాతో ముందుకు సాగుతుండటం బాధాకరమని, మతపరమైన రిజర్వేషన్లకు బిజెపి వ్యతిరేకమని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఖమ్మం బీజేపీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, కాంగ్రెస్ పార్టీ ధర్నా ప్రయోజనాల వెనుక దాగిన అసలైన లక్ష్యాన్ని బహిర్గతం చేశారు. "డిల్లీలో జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన ధర్నా ఎట్టి పరిస్థితుల్లోనూ బీసీల హక్కుల కోసం కాదు. అది పూర్తిగా ముస్లింలకు రిజర్వేషన్ కల్పించే ప్రయత్నమేనన్నారు బీసీ రిజర్వేషన్ బిల్లుప్‌తో మతపరమైన వర్గాలకు లాభం చేకూర్చాలన్నదే వారి దుశ్చింతన," అని మండిపడ్డారు. నిజమైన బీసీ హక్కుల కోసం పోరాటం చేయాల్సిన సమయంలో కాంగ్రెస్ పార్టీ బీసీలను వేదికగా పెట్టుకొని ముస్లింలకు ప్రాధాన్యతనిచ్చే ప్రయత్నం చేస్తోందని ఆయన ఆరోపించారు. "బీసీలకు ఐదు శాతం, ముస్లింలకు పక్కాగా ఇరవై శాతం రిజర్వేషన్ ఇవ్వాలన్న కాంగ్రెస్ విధానం రాజ్యాంగానికి విరుద్ధం అన్నారు. మతపరమైన రిజర్వేషన్ అనేది రాజ్యాంగం స్పష్టంగా నిషేధించింది," అని స్పష్టం చేశారు. జంతర్‌మంతర్ వద్ద జరిగిన ధర్నాకు బీసీల మద్దతు కరువై, పేమెంట్ ఆర్టిస్టులను తీసుకెళ్లి బంధువుల మధ్య తలెత్తే దయనీయ దృశ్యాలను కనిపించేలా చేశారు. "ఇది బీసీలకు సంఘటన కాకుండా బీజేపీపై కుట్రగా అభివర్ణించాల్సిన స్థితి అన్నారు. కాంగ్రెస్ నేతలు సమాజాన్ని మోసం చేస్తున్నారు," అని విమర్శించారు.

**ఒక బీసీని సీఎం చేసిన దాఖలా ఉందా..?**

బీసీల హక్కులపై పెద్ద గొంతుగా మాట్లాడే కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు ఒక్క బీసీ నేతను కూడా ముఖ్యమంత్రిగా చేసిందా..? అని ప్రశ్నించారు. "బీసీ లు వాడుకునే వస్తువులుగా మారిపోయారన్నారు. పదవులు బీసీలకు ఇవ్వడం కన్నా తమ నేతల కులరాజకీయాలకు మాత్రమే ఉపయోగపడుతున్నాయి," అని మండిపడ్డారు. "బీసీ డిక్లరేషన్ కేవలం మాటల మాయ. బడ్జెట్‌లో దానికి ప్రతిఫలించేదేమీ లేదు. రూ. 20 వేల కోట్ల సబ్ ప్లాన్ హామీ గాలికి వదిలేశారు. ఇది బీసీలను మోసం చేసే అత్యంత ఘోరమైన రాజకీయ వ్యూహం," అని పేర్కొన్నారు.

**కేంద్రంలో బీసీ అభ్యున్నతికి బీజేపీ కృషి**

బీజేపీ పాలనలో బీసీల అభ్యున్నతి కోసం అనేక ప్రయోజనాత్మక పథకాలు అమలవుతున్నాయని, ప్రధానమంత్రి ముద్రా యోజన, వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రోడక్ట్, బీసీ కార్పొరేషన్ ద్వారా ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలవడం వంటి విషయాలను ఉదహరించారు. "మేం హామీ ఇచ్చిన వాటిని నెరవేర్చే బాటలో ఉంటాం. కాంగ్రెస్‌లా మాటలు చెబుతూ మోసం చేయం," అని ఆయన హామీ ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ వర్గాలు కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పే రోజు దగ్గర్లోనే ఉందని వ్యాఖ్యానించిన ఆయన, "ప్రజలు కర్రు కాల్చి వాత పెడతారని భయపడి బీసీ రిజర్వేషన్ బిల్లు లేవనెత్తారు కానీ దాన్ని సీరియస్‌గా తీసుకోనవసరం లేదు. ప్రజలు మోసాల్ని గుర్తించగలరు, అన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఈ వి రమేష్, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, ఆల్లిక అంజయ్య, అర్బన్ మండల అధ్యక్షులు కుమిలి శ్రీనివాసరావు, పమ్మి అనిత, తడుపునూరి రవీందర్, రుద్రగాని మాధవ్, జ్యోతుల యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ బైలెల్లి నాదో... తల్లి బయలుదేరినాదో.



**తోరూర్‌లో బోనమెత్తిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి.**

**కనుల పండుగగా సాగిన బోనాల పండుగ ఉత్సవం.**



**తొర్రూర్ ప్రతినిధి,ఆగస్టు 6(పిసిడబ్ల్యు న్యూస్):** మహబూబాబాద్ జిల్లా,తొర్రూరు పట్టణంలో బోనాల పండుగలో భాగంగా ముత్యాలమ్మ తల్లికి బోనం సమర్పించిన టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సి రాజేందర్ రెడ్డి.మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలో బుధవారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సి రాజేందర్ రెడ్డి ప్రత్యేక ఆకర్షణగా బోనం ఎత్తి పాల్గొన్నారు. పట్టణంలోని కూరగాయలమార్కెట్ సెంటర్ నుండి అభిమానులు ఏర్పాటు చేసిన ఎడ్ల బండిపై స్వారీ(ఊరేగింపు) చేస్తూ, మహిళలతో కలిసి ర్యాలీగా బయలుదేరిన ఝాన్సి రాజేందర్ రెడ్డి ప్రత్యేక పూజలతో తొర్రూరు ముత్యాలమ్మ తల్లికి బోనం సమర్పించారు. ఈ ఊరేగింపులో వాయిద్యాల మేళంతో, డోలు, తాశా మేళాలతో వాతావరణం సందడిగా మారింది. గ్రామ మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో నృత్యాలు చేస్తూ, కళకళలాడేలా వేడుకలను మరింత భక్తిశ్రద్ధలతో కొనసాగించారు. ఊరేగింపులో యువత, పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి ప్రసంగిస్తూ తెలంగాణ సంప్రదాయాల్లో బోనాల పండుగకు ప్రత్యేక స్థానం ఉంది అన్నారు. అమ్మవారికి బోనం సమర్పించడం అనేది మన ఆధ్యాత్మికత, భక్తి భావనకు అద్దం పడుతుంది. ప్రజల సుఖసంతోషాల కోసం, గ్రామాలలో శాంతి, ఐక్యత నెలకొలిపేందుకు అమ్మవారి ఆశీస్సులు కోరుకుంటున్నాను. మహిళలతో కలిసి సంప్రదాయాన్ని కొనసాగించడం ఎంతో గర్వకారణం అని అన్నారు. బోనాల పండుగను రాష్ట్రపర్వంగా ప్రకటించి, మహిళల పాత్రకు మరింత గౌరవం కల్పించినది కాంగ్రెస్ పార్టీ పాలనలోనే జరిగింది అని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని ఝాన్సి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పట్టణ కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువజన నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. పండుగ వాతావరణంలో తొర్రూరు పట్టణం భక్తిశ్రద్ధలతో మార్మోగింది..



## ఎల్లప్పుడూ మొక్కలు నాటాలి

**- హరిత మిత్ర రాష్ట్ర అవార్డు గ్రహీత....దైద వెంకన్న.**



**మహబూబాబాద్ ఆగస్టు 6(పిసిడబ్ల్యు న్యూస్):** ప్రజా హృదయం స్వచ్ఛంధ సేవా సంస్థ వ్యవస్థాపకులు దైద వెంకన్న అందరూ భగుండాలని వారికి స్వచ్ఛమైన గాలి అందించడమే లక్ష్యంగా పెట్టుకొని నిరంతరం మొక్కలు నాటే కార్యక్రమానికి క్రమం తప్పకుండా కృషి చేస్తున్నాడు. దీనిలో భాగంగానే వరంల్లులో లేబర్ కాలనీలో ఉంటున్న బాసిక విజయ్ తన పుట్టిన రోజు వేడుకకు రమ్మని ఆహ్వానించగా వరంగల్ కి వెళ్ళి భాసిక విజయ్ కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి వారికి మొక్కను బహుకరించారు. వెంకన్న మాట్లాడుతూ పుట్టినరోజు,పెళ్లి రోజు,గృహప్రవేశలకు,చనిపోయిన రోజు,పెద్ద కర్మ ల సందర్భాలల్లో ఇప్పటి వరకు 3 లక్షలకు పైగా మొక్కలు ఇచ్చానని తెలిపారు. ఈకార్యక్రమంలో జక్కం దాసు,యండి యాకూబ్,బరిగేల సుధాకర్,ఐత అరుణ్, మల్కా శ్రీనాథ్,సలీం,బాసికే అఖిల్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ జన్మదిన వేడుకలు



**షాద్ నగర్, ఆగస్టు 6(పిసిడబ్ల్యు న్యూస్):** షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, జేఏసీ నేత కరుణాకర్ జన్మదిన వేడుకలు పట్టణంలో ఘనంగా జరిగాయి. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేళ జేఏసీ నాయకుడు కర్ణాకర్ జన్మదిన వేడుకలను జేఏసీ చైర్మన్ జనార్ధన్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఘనంగా జరిపారు. జయంతి వేడుకలను జరిపిన అనంతరం కరుణాకర్ కు పలువురు నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సన్మానించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, జేఏసీ చైర్మన్ జనార్ధన్, కన్వీనర్ నక్క బాలరాజ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, రఘునాయక్, బుచ్చయ్య, అద్దెట్ల రాజు, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, దంగు శ్రీనివాస్ యాదవ్, బీసీ నాయకుడు మేకల వెంకటేష్, టీఎన్జీవో నాయకులు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్,జర్నలిస్ట్ కెపి, టిజీ శ్రీనివాస్ లు కరుణాకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి

**- నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి**



**నెక్కొండ ఆగస్టు 6(పిసిడబ్ల్యు న్యూస్):** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లావుడ్యా తిరుమల్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక ఆర్ , బి గెస్ట్ హౌస్ లో కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,డీసీసీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ,నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివకుమార్, మండలప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాటి శ్రీనివాస్,నెక్కొండ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,కొత్తపెల్లి రత్నం, మండలయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్ సోషల్ మీడియాకన్వీనర్ రావుల తిరుపతిరెడ్డి ఎన్ఎస్ యుఐ బోడ శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్,మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్ మహ్మద్ అన్వర్ కక్కెర్ల నాగయ్య, రామరపు రాము వనం యాకంతం పోరండ్ల రాంచందర్, ఇదునూరి ప్రభాకర్,వద్దే సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం అనగానే నేను గుర్తుకు రావడం పూర్వజన్మ సుకృతం: చిరంజీవి



"రక్తదానం అనగానే నేను గుర్తొస్తున్నానంటే అది నా పూర్వజన్మ సుకృతం" అని మెగాస్టార్ చిరంజీవి పేర్కొన్నారు. ఫీనిక్స్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ డ్రైవ్ లో మాట్లాడుతూ చిరంజీవి ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో తేజ సజ్జాతో కలిసి చిరంజీవి పాల్గొన్నారు. రక్తదానం గొప్పతనాన్ని వివరిస్తూ ఓ జర్నలిస్ట్ రాసిన ఆర్టికల్ చదివాకే బ్లడ్ బ్యాంక్ పెట్టాలనే ఆలోచన వచ్చిందని గుర్తుచేసుకున్నారు. ఆ జర్నలిస్ట్ కు తాను ఎప్పటికీ రుణపడి ఉంటానని తెలిపారు. బ్లడ్ డొనేషన్ క్యాంపుకు హాజరైన వారికి, రక్తదానం చేసిన వారికి చిరంజీవి కృతజ్ఞతలు తెలిపారు.


**రాజకీయాలకు దూరంగా ఉంటున్నా..**

కొంతకాలంగా తాను రాజకీయాలకు దూరంగా ఉంటున్నానని ఈ సందర్భంగా చిరంజీవి తెలిపారు. అయితే, ఇటీవల ఓ రాజకీయ నాయకుడు తనను అకారణంగా దూషించారని చెప్పారు. ఆ తర్వాత సదరు నాయకుడు ఓ ప్రాంతానికి వెళితే.. అక్కడ ఓ మహిళ ఆయనకు ఎదురు తిరిగిందని చెప్పారు. చిరంజీవిని ఎందుకు దూషించావంటూ ఆయనను నిలదీసింది. ఈ సందర్భంగా సదరు మహిళ భావోద్వేగానికి గురైందని చిరంజీవి తెలిపారు. ఆ వీడియో తనదాకా రావడంతో సదరు మహిళ ఎవరు.. ఎందుకు అంతగా భావోద్వేగానికి గురైందని ఆరా తీసినట్టు పేర్కొన్నారు. ఒకప్పుడు చిరంజీవి బ్లడ్‌బ్యాంక్ ద్వారా ఆమె బిడ్డ ప్రాణాలు నిలిచాయని, అందుకే తానంటే ఆమెకు గౌరవమని తెలిసిందని, ఆమె మాటలు విన్నాక తన హృదయం ఉప్పొంగిందని చిరంజీవి తెలిపారు.

**సోషల్ మీడియాలో ట్రోల్స్ పై..**

సోషల్ మీడియాలో విమర్శలపై ఎందుకు స్పందించరంటూ చాలామంది తనను అడుగుతుంటారని చిరంజీవి చెప్పారు. ఆ విమర్శలు, ట్రోల్స్ పై తాను స్పందించాల్సిన అవసరం లేదని, తాను చేసిన మంచి పనులే మాట్లాడతాయని వివరించారు. 'నేను చేసిన మంచి పనులు, నా అభిమానుల ప్రేమానురాగాలే నాకు రక్షణ కవచాలు' అని అన్నారు. "మనల్ని ఎవరైనా మాటలంటే మనం చేసిన మంచే సమాధానం చెబుతుంది. అందుకే నేను ఎప్పుడూ దేనికీ స్పందించను. నాలాగా మంచి చేసే నా తమ్ముళ్లకు సాయంగా ఉంటాను. ఇతర దేశాల్లో ఉన్న అభిమానులు కూడా నా మాటను స్ఫూర్తిగా తీసుకుని రక్తదానం చేస్తున్నారు. వాళ్లందరికీ అభినందనలు" అని చిరంజీవి పేర్కొన్నారు.

# జూనియర్ ఎన్టీఆర్ సినిమాకు భారీగా ధరలు




జూనియర్ ఎన్టీఆర్ నటిస్తున్న వార్ 2 చిత్రం. ఈ సినిమా హిందీలో సాధారణ ధరలతో విడుదల కాబోతుండగా, డబ్బింగ్ వెర్షన్ తెలుగులో మాత్రం టికెట్ ధరలను నిర్మాతలు పెంచబోతున్నట్లు తెలుస్తోంది. దీంతో ప్రతి స్టార్ సినిమాకు పెరుగుతున్న టికెట్ ధరలతో పాటు, డబ్బింగ్ సినిమాలకు కూడా టికెట్ రేట్లు పెంచడం ప్రస్తుతం నెటిజన్ల ఆగ్రహానికి కారణమవుతోంది. ఎన్టీఆర్ నటిస్తున్న వార్ 2 సినిమాతో పాటు రజనీకాంత్ నటిస్తున్న కూలీ చిత్రాలు సొంత భాషల్లో సాధారణ టికెట్ ధరల్లోనే ప్రేక్షకులకు అందుబాటులోకి రాబోతుండగా.., తెలుగులో ఈ సినిమాలకు టికెట్ ధరలను పెంచబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇవే కాకుండా ఇంతకుముందు వచ్చిన చాలా తెలుగు సినిమాలకు కూడా టికెట్ ధరలను పెంచి జనాన్ని థియేటర్లకు రాకుండా చేస్తున్నారు నిర్మాతలు. దీంతో సోషల్ మీడియాలో ఈ అంశంపై తీవ్రమైన ట్రోలింగ్ జరుగుతోంది. "ఒకే సినిమా, ఒకే కంటెంట్, కానీ వేర్వేరు భాషలకు వేర్వేరు ధరలు ఎందుకు?" అని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. "ఇది తెలుగు ప్రేక్షకులను దోచుకోవడమే" అని వారు ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో తెలుగు సినీ పరిశ్రమ స్పందించాల్సిన అవసరం ఉందని, లేకపోతే ప్రేక్షకులు సినిమా చూడటం మానేసి ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లపై ఆధారపడటం పెరుగుతుందని నెటిజన్లు ఆరోపిస్తున్నారు. ఇది భవిష్యత్తులో తెలుగు సినిమా పరిశ్రమకు చాలా నష్టం కలిగించే అవకాశం ఉందని తెలుపుతున్నారు. గతంలో ఒక సినిమా టికెట్ ధర గరిష్టంగా రూ.150 నుండి రూ.200 వరకు ఉండేది. కానీ ఇప్పుడు కొత్తగా విడుదలయ్యే ప్రతి స్టార్ సినిమాకు టికెట్ ధరలు రూ.300 నుండి రూ.400 వరకు చేరుకున్నాయి. కొన్ని మల్టీప్లెక్స్‌లలో అయితే మొదటి వారం టికెట్ ధరలు రూ.500 వరకు కూడా పెంచుతున్నారు. ఈ ధరలు సామాన్య ప్రేక్షకుడికి చాలా భారంగా మారాయి. దీంతో కుటుంబంతో కలిసి సినిమా చూడాలంటే దాదాపు రూ.2 వేలకు పైగా ఖర్చు చేయాల్సి వస్తుంది.


# ఈడీ విచారణకు హాజరైన విజయ్‌దేవరకొండ



అగ్ర కథానాయకుడు విజయ్ దేవరకొండ బెట్టింగ్ యాప్ కేసులో ఈడీ ముందు విచారణకు హాజరయ్యాడు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దూకుడు పెంచిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ కేసులో విచారణకు హాజరు కావాలని నటుడు ప్రకాశ్ రాజ్‌తో పాటు పలువురు నటులకు ఈడీ అధికారులు నోటీసులు జారీ చేశారు. దీంతో గత నెల 30న ప్రకాశ్ రాజ్ హైదరాబాద్ బషీర్‌బాగ్‌లో ఉన్న ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. అయితే నేడు విచారణకు రావాలని విజయ్‌కి నోటీసులు జారీ చేయగా.. తాజాగా అతడు ఈడీ ముందు విచారణకు హాజరయ్యాడు. తెలంగాణ ప్రభుత్వం నిషేధించిన ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు పలువురు సినీ సెలబ్రిటీలపై ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ యాప్‌ల ప్రమోషన్ ద్వారా పెద్ద ఎత్తున మనీలాండరింగ్ జరిగినట్లు ఈడీ అనుమానిస్తోంది. ఈ నేపథ్యంలోనే బెట్టింగ్ యాప్‌ల ప్రచారం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నటులకు ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో ఇప్పటికే హీరోలు ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండతో పాటు రానా దగ్గుబాటి, నటి మంచు లక్ష్మి వంటి వారికి కూడా ఈడీ నోటీసులు పంపింది. రానా దగ్గుబాటి ఇప్పటికే విచారణకు హాజరుకావాల్సి ఉండగా.. సినిమా షూటింగ్‌లు ఉండడంతో విచారణకు మరికొంత సమయం కోరాడు.

# 'డేవిడ్ రెడ్డి'గా మంచు మనోజ్..

## ఆసక్తికరంగా మూవీ పోస్టర్




విలక్షణ నటుడు మంచు మనోజ్ చాలా కాలం తర్వాత ఒక భారీ చారిత్రక యాక్షన్ డ్రామాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. తన 21వ చిత్రంగా 'డేవిడ్ రెడ్డి' అనే టైటిల్‌ను ప్రకటించారు. సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టి 21 ఏళ్లు పూర్తయిన ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన ఈ కొత్త ప్రాజెక్ట్‌ను వెల్లడించారు. ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను కూడా విడుదల చేయగా, అది ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ సినిమా 1897 నుంచి 1922 మధ్య కాలంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం నేపథ్యంలో సాగుతుందని చిత్రబృందం తెలిపింది. కుల వివక్ష నుంచి పుట్టి, బ్రిటిష్ సామ్రాజ్యాన్నే గడగడలాడించిన ఒక సామాన్య యోధుడి సాహసగాథగా 'డేవిడ్ రెడ్డి'ని తెరకెక్కించనున్నారు. "మద్రాస్ ప్రెసిడెన్సీలో పుట్టి, ఢిల్లీలో పెరిగి, ఇప్పుడు బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కదిలిస్తున్నాడు" అనే ట్యాగ్‌లైన్ సినిమా కథాంశంపై అంచనాలను పెంచుతోంది. ఇందులో మనోజ్ మునుపెన్నడూ చూడని శక్తిమంతమైన పాత్రలో కనిపించనున్నారు. హనుమ రెడ్డి యక్కంటి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా, మోటూకూరి భరత్, నల్లగంగుల వెంకట్ రెడ్డి నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా ప్రీ-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, స్క్రిప్ట్‌కు తుది మెరుగులు దిద్దుతున్నామని దర్శకనిర్మాతలు తెలిపారు. ఈ సందర్భంగా మంచు మనోజ్ సోషల్ మీడియాలో తన ఆనందాన్ని పంచుకున్నారు. "సినిమాల్లో నా 21 ఏళ్ల ప్రయాణం పూర్తయింది. నేను ప్రేమించే పనిని ఇంకా చేస్తున్నందుకు ఆశీర్వదించబడినట్లు భావిస్తున్నాను. అదే ప్రేమ, ఆశతో నా 21వ చిత్రం 'డేవిడ్ రెడ్డి'ని ప్రకటిస్తున్నాను. ఇది ఒక ఉద్వేగభరితమైన చారిత్రక యాక్షన్ డ్రామా. రాబోయే ప్రయాణం కోసం ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాను" అని మనోజ్ పేర్కొన్నారు.

# పుష్ప-2 తొక్కిసలాటపై ఎన్‌హెచ్‌ఆర్సీ సీరియస్



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన 'పుష్ప 2' సినిమా ప్రీమియర్ షో సందర్భంగా హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్ సీరియస్ అయ్యింది. ఈ ఘటనపై వివరణ ఇవ్వాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి మానవ హక్కుల కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఈ తొక్కిసలాటలో ఒక మహిళ మరణించగా, ఆమె కుమారుడు తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయంపై అందిన ఫిర్యాదును పరిశీలించిన జాతీయ మానవ హక్కుల కమిషన్, సినిమా థియేటర్ వద్ద తగిన భద్రతా చర్యలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటనను సీరియస్‌గా పరిగణిస్తూ, మృతురాలి కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం అందించాలని అలాగే ఈ సంఘటనపై పూర్తి నివేదికను సమర్పించాలని తెలంగాణ పోలీసులను ఆదేశించింది. కాగా.. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు వెలువడాల్సి ఉంది.

# 'ఘాట్ లో ఘాటీలే ఉంటారు సార్'..

## పవర్ ఫుల్ గా ఘాటీ ట్రైలర్..



స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి.. ఇప్పుడు కెరీర్ లో మళ్ళీ స్పీడ్ పెంచింది. చివరగా మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి మూవీతో వచ్చి మంచి విజయాన్ని అందుకున్న అమ్మడు.. ఇప్పుడు ప్రతిష్టాత్మక మూవీ ఘాటీతో సందడి చేయనుంది. టాలీవుడ్ ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో ఆ సినిమా కూడా ఒకటన్న విషయం తెలిసిందే. విక్రమ్ ప్రభు ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. క్రైమ్ అండ్ యాక్షన్ థ్రిల్లర్ గా తెరకెక్కుతున్న ఆ సినిమాను క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే అనుష్క, క్రిష్ కాంబోలో వచ్చిన వేదం మూవీ మెప్పించింది. ఇప్పుడు మరోసారి కాంబో రిపీట్ అవ్వడంతో అంతా భారీ అంచనాలు పెట్టుకున్నారు. అదే సమయంలో సినిమా నుంచి రిలీజ్ అయిన పోస్టర్స్, టీజర్ పాజిటివ్ బజ్ క్రియేట్ చేసి అంచనాలు పెంచాయి. తాజాగా మూవీ ట్రైలర్ విడుదల చేశారు మేకర్స్. విడుదల తేదీపై కూడా క్లారిటీ ఇచ్చారు. సెప్టెంబర్ 5వ తేదీన సినిమాను రిలీజ్ చేస్తున్నట్లు తెలిపారు. థియేటర్లలో చిత్రం ప్రేక్షకులను అలరించనుందని మేకర్స్ హామీ ఇస్తున్నారు. అదే సమయంలో ట్రైలర్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. సినీ ప్రియులను ఆకట్టుకుని దూసుకుపోతోంది. ట్రెండింగ్ లో కూడా నిలిచింది. ఘాట్లకు చెందిన వ్యక్తిగా అనుష్కను పరిచయం చేశారు మేకర్స్. గంజాయిని అక్రమంగా రవాణా చేస్తుంటుంది. ఆమె పార్ట్ టైమ్‌లో బస్ కండక్టర్ గా పని చేస్తుంటుంది. ఆ టిపికల్ జాబ్ లో కూడా స్ట్రాంగ్ గా వర్క్ చేస్తుంటుంది. విక్రమ్ ప్రభు ఆమె ప్రేమికుడిగా, విప్లవకారుడిగా కనిపిస్తాడు. చైతన్య రావు, జాన్ విజయ్, రవీంద్ర విజయ్ విరోధులుగా.. జగపతి బాబు పోలీసు అధికారిగా కనిపిస్తారు. సినిమాలో అనుష్క నేరస్థురాలిగా మారిన ఓ బాధితురాలిగా కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఆమె చేతి పైన ఓ విచిత్రమైన టాటూ స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది. ఓవరాల్ గా అనుష్కను ఫుల్ వైలెంట్ గా చూపించారు మేకర్స్.

# నిజంగా అందాల రాశి



ఊహలు గుసగుసలాడే సినిమాతో హీరోయిన్‌గా 2014లో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన రాశి ఖన్నా మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు దక్కించుకుంది. అంతకు ముందు చేసిన సినిమాలు పెద్దగా బ్రేక్ తీసుకుని రాలేక పోయాయి, అంతే కాకుండా అవి ఏవీ హీరోయిన్ పాత్రలు కాకపోవడంతో రాశి ఖన్నా టాలీవుడ్‌లో ఊహలు గుసగులాడే సినిమా తర్వాత బిజీగా మారింది. బ్యాక్ టు బ్యాక్ రవితేజతో బెంగాల్ టైగర్, సాయి ధరమ్ తేజ్‌తో సుప్రీమ్, ఎన్టీఆర్ జై లవకుశ, వరుణ్ తేజ్ తో తొలి ప్రేమ ఇలా చాలా సినిమాల్లో నటించింది. ఎన్టీఆర్‌తో మినహా మరే స్టార్ హీరోతో రాశి ఖన్నా సినిమాలు చేసే అవకాశాలు దక్కించుకోలేదు. ఈ మధ్య కాలంలో టాలీవుడ్ నుంచి ఈమెకు ఆఫర్లు చాలా తక్కువగా వస్తున్నాయి. అయితే లక్కీగా బాలీవుడ్, కోలీవుడ్ నుంచి ఈమెకు వరుస ఆఫర్లు వస్తున్నాయి. అక్కడ మంచి విజయాలను సొంతం చేసుకోవడం ద్వారా రాశి ఖన్నా కెరీర్ మరింత స్పీడ్ అందుకున్నట్లు అయింది. వైట్ డ్రెస్‌లో అందాల రాశి సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందమైన ఫోటోలు, వీడియోలను రాశి ఖన్నా షేర్ చేయడం మనం చూస్తూ ఉంటాం. రాశి అందమైన ఫోటోలు షేర్ చేసిన ప్రతిసారి వైరల్ కావడం జరుగుతుంది. మరోసారి అందాల రాశి తన అందమైన ఫోటోలను షేర్ చేసింది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ ఉన్న ఏ హీరోయిన్ ఫోటోలు షేర్ చేసినా వైరల్ అవ్వడం కామన్ విషయం. అలాంటిది రాశి ఖన్నా ఫోటోలు షేర్ చేస్తే వైరల్ కాకుండా ఉంటుందా.. అందాల రాశి ఖన్నా ఆకట్టుకునే అందంతో మరోసారి సర్‌ప్రైజ్ చేసింది. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి ఫిజిక్ రాశి ఖన్నా సొంతం అంటూ ఈ ఫోటోలకు చాలా మంది నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. వైట్ డ్రెస్ లో రాశి ఖన్నా మెరిసి పోతుందని, పేరుకు తగ్గట్లుగా ఈమె అందాల రాశి అనడంలో ఏమాత్రం డౌట్ లేదు అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు.